


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 201, పేజీలు - 08
శనివారం, జనవరి 3, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## అదో చెడ్డ పొరుగుదేశం

### పాకిస్థాన్‌పై జైశంకర్ ఫైర్



మద్రాస్ (ప్రశ్న న్యూస్)విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ఒక "చెడ్డ పొరుగు దేశం" అని అభివర్ణించారు. ఉగ్రవాదం నుంచి తమ ప్రజలను కాపాడుకునే హక్కు భారత్‌కు ఉందని, ఆ హక్కును తాము వినియోగించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్ విద్యార్థులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతేడాది పహల్గామ్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాద సంస్థ ది

2లో..

## మూసీకి మహర్దశకు

# ముహూర్తం ఫిక్స్

### శుభవార్త చెప్పిన సీఎం రేవంత్

- మూసీ పునరుజ్జీవనానికి ప్రభుత్వ కార్యాచరణ.. మార్చి 31 డెడ్‌లైన్
- ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం.. గోదావరి జలాల తరలింపు
- గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా రెండేళ్లలోపే గోదావరి నీళ్లను గండిపేటకు చేర్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన మొదటిదశ డీటైల్డ్ ప్రాజెక్టు నివేదిక సంక్రాంతి నాటికి సిద్ధమవుతుందని, ప్రాజెక్టు వ్యయంపై స్పష్టత వస్తుందని ఆయన శాసనసభకు వివరించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

### మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తో నైట్ ఎకానమీ


మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు మొదటిదశకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు 4 వేల కోట్ల రూపాయలకు పైగా రుణం అందించేందుకు సమ్మతించిందని

2లో..



## ఇది ముమ్మాటికీ కుట్రే

### - సీఎం రేవంత్ పై విరుచుకుపడిన హరీశ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. బనకచర్ల ముప్పును ముందుగా పసిగట్టింది బీఆర్ఎస్ పార్టీయేనని, తాము 'ముల్లుకర్ర'తో కాదు 'బల్లెం'తో పొడిస్తే తప్ప ఈ ప్రభుత్వం నిద్రలేవలేదని ఆయన ధ్వజమెత్తారు. అనేక ప్రెస్ మీట్లు పెట్టి హెచ్చరించినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. తమ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఏపీ, తెలంగాణతో సమావేశం ఏర్పాటు చేసిందని హరీశ్ రావు తెలిపారు. "మేము వద్దని ఎంతగా వారించినా రేవంత్ రెడ్డి ఢిల్లీ సమావేశానికి వెళ్లారు. బనకచర్ల అంశం ఎజెండాలో లేదని మొదట బుకాయించారు. కానీ, మేము ఎజెండాను బయటపెట్టి వాస్తవాలను బట్టబయలు చేశాం. ఆ తర్వాత ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా బనకచర్లపై చర్చ జరిగిందని, కమిటీ వేశారని చెప్పడంతో రేవంత్ రెడ్డి అబద్ధం బట్టబయలైంది" అని హరీశ్ వివరించారు.

2లో..

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల

# పరిష్కారానికి కమిటీ

### - హఠాత్తుగా కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఒక కీలక అడుగు వేసింది. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ , ప్రాజెక్టుల నిర్వహణపై తలెత్తుతున్న విభేదాలను సాంకేతిక, పరిపాలనాపరంగా పరిష్కరించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేసింది. ఈ కమిటీ ఏర్పాటు ద్వారా వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ నేతఅత్వంలో ఏర్పాటైన ఈ కమిటీపై అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ కమిటీలో నీటి వనరుల రంగానికి చెందిన కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. కృష్ణా , గోదావరి నదీ యాజమాన్య బోర్డులు కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ఛైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చీఫ్

2లో..



## అమరావతి నిర్మాణ పనుల్లో

# మరో కీలక అడుగు

### - పంపింగ్ స్టేషన్2 పనులకు టెండర్ల ఖరారు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉండవల్లి వద్ద పంపింగ్ స్టేషన్-2 నిర్మాణానికి సంబంధించిన టెండర్లను అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) ఖరారు చేసింది. సుమారు రూ. 443.76 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు కాంట్రాక్టును మేఘా ఇంజినీరింగ్ సంస్థ దక్కించుకుంది. ఈ పంపింగ్ స్టేషన్ ద్వారా 8400 క్యూసెక్కుల వరద నీటిని కృష్ణా

2లో..

## బీఆర్ఎస్ అసెంబ్లీ

# బహిష్కరణ

### - అసెంబ్లీని గాంధీభవన్‌లా నిర్వహిస్తున్నారని ఆగ్రహం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ నడుపుతున్నారా లేక సీఎల్పీ మీటింగ్ నడుపుతున్నారా అని బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. స్పీకర్ వైఖరి సీఎం వాడిన భాషకు నిరసనగా అసెంబ్లీని బహిష్కరిస్తున్నామని హరీష్ రావు ప్రకటించారు. మూసి ప్రక్షాళన అంశంపై సభలో జరిగిన చర్చ తర్వాత బీఆర్ఎస్ ఈ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం తీసుకునే ముందు అసెంబ్లీలో హరీష్ మాట్లాడారు. తమపై వివక్ష చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే మైక్ కట్ చేసి ప్రతిపక్షాల గొంతు గొంతునొక్కుతున్నారని

2లో..

## దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో

# 25 శాతం ఏపీకే

### - సంచలన ప్రకటన చేసిన నారా లోకేశ్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన ఒక ఆసక్తికరమైన ట్వీట్ సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారతదేశం 2025-26 ఆర్థిక సంవత్సర మొత్తం పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్ వాటా ఏకంగా 25.3 శాతంగా ఉంది! ఏపీ కేవలం ఇతరులతో పోటీ పడటం లేదు అందరికంటే ముందు దూసుకుపోతోంది అంటూ ఆయన పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఇదేనని, పెట్టుబడిదారులు ఏపీని ఎంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.నారా లోకేష్ ఈ ట్వీట్ చేయడానికి ప్రధాన కారణం ఫోర్బ్స్ ఇండియా, సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వెల్లడించిన తాజా గణాంకాలు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు ఆకర్షించిన పెట్టుబడులను విశ్లేషించిన ఈ నివేదికల ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశం మొత్తానికి వచ్చిన పెట్టుబడి

2లో..

## ఖమ్మం జిల్లాలో కాలువలో

# పడిపోయిన స్కూల్ బస్సు

### - ప్రమాద సమయంలో బస్సులో 100 మంది విద్యార్థులు



2లో..

## మీరు రాకుంటే కష్టం నాన్న

### - బీఆర్ఎస్‌ను మళ్లీ టార్గెట్ చేసిన కల్వకుంట్ల కవిత

- ఇకనైనా కేసీఆర్ మౌనం వీడాలి.. లేకుంటే బీఆర్ఎస్ ఖతం
- ట్రబుల్ షూటర్ల వల్ల ఏం కాదన్న జాగృతి చీఫ్
- హరీశ్ రావును టార్గెట్ చేసి ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. బీజేపీ కూడా రేవంత్ వాడిన భాషను ఖండించింది. ఈ విషయంపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. అసెంబ్లీ లాబీలో జరిగిన చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను ఉరి తీయాల్సి వస్తే రేవంత్ రెడ్డిని ఒకసారి కాదు రెండుసార్లు

2లో..



## ఎంపీ ప్రియాంక చతుర్వేది లేఖ ఎఫెక్ట్

### - 'గ్రోక్'పై ఎక్స్‌కు కేంద్రం నోటీసులు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ఎక్స్' కు చెందిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'లో అసభ్యకర కంటెంట్‌పై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. గ్రోక్ సృష్టించిన అసభ్య, అశ్లీల, చట్టవిరుద్ధ కంటెంట్‌ను వెంటనే తొలగించాలని కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచార, సాంకేతిక శాఖ నోటీసులు జారీ చేసింది. తీసుకున్న చర్యల నివేదికను 72 గంటల్లో అందజేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఐటీ చట్టంలోని నిబంధనలు పాటించలేదంటూ 'ఎక్స్' భారత ప్రతినిధికి నోటీసులు జారీ

2లో..


## ఐబొమ్మ రవి విచారణలో

# కొత్త ట్విస్ట్

### - తెలుగులో హీరో క్రేజ్ ఆధారంగానే పైరసీ ధరలు నిర్ధారణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సినిమా నిర్మాతలకు బొమ్మ, హిట్టో, ఫ్లాపో తెలియాలంటే బాక్సాఫీస్ రిజల్ట్ వరకూ ఆగాలేమో కానీ ఐబొమ్మ కేసులో నిందితుడు రవి మాత్రం క్షణాల్లో సినిమా లెక్కలు తేల్చేవాడట. సినిమా రిలీజ్ అయిన క్షణాల్లోనే హీరో క్రేజ్, వీడియో క్వాలిటీ ఆధారంగా పైరసీ సినిమాకు రేటు ఫిక్స్ చేసే వాడని సమాచారం. ఇదంతా క్షణాల్లో చకచకా

2లో..



## ఐదు బిల్లులకు

# అసెంబ్లీ ఆమోదం

### - చర్చ లేకుండానే బిల్లుల ఆమోదం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూడు రోజుల విరామం తర్వాత తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు శుక్రవారం తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఐదు కీలక బిల్లులను సభలో ప్రవేశపెట్టగా శాసనసభ వాటికి ఆమోదం తెలిపింది. వీటిలో అత్యధికంగా నాలుగు బిల్లులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సభ ముందు ఉంచారు. పాలనలో సంస్కరణలు, విద్యా రంగంలో మార్పులే లక్ష్యంగా

2లో..



# అదో చెడ్డ పొరుగుదేశం

రెసిస్టెన్స్ ఫ్రంట్ జరిపిన దాడి తర్వాత, భారత్ "ఆపరేషన్ సిందూర్" చేపట్టిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. "మేము మా హక్కును ఎలా వినియోగించుకుంటామనేది మా ఇష్టం. ఏం చేయాలో, ఏం చేయకూడదో ఎవరూ మాకు చెప్పలేరు. మమ్మల్ని మేము రక్షించుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం" అని ఆయన అన్నారు. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా, పశ్చాత్తాపం లేకుండా ఉగ్రవాదాన్ని కొనసాగిస్తోందని మండిపడ్డారు.సింధు జలాల ఒప్పందం గురించి కూడా జైశంకర్ మాట్లాడారు. "చాలా ఏళ్ల క్రితం మనం నీటి పంపకాల ఒప్పందానికి అంగీకరించాం. కానీ, దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు, అక్కడ మంచి పొరుగు సంబంధాలు లేనట్టే. మంచి సంబంధాలు లేనప్పుడు, దాని ప్రయోజనాలు కూడా ఉండవు. నాతో నీళ్లు పంచుకో, కానీ నేను నీపై ఉగ్రవాదాన్ని కొనసాగిస్తాను అంటే కుదరదు" అని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ దాడి తర్వాత ఈ ఒప్పందం నిలిపివేసిన సంగతి తెలిసిందే. భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాకిస్థాన్ సైన్యమే కారణమని జైశంకర్ గత నెలలో వ్యాఖ్యానించారు. మంచి ఉగ్రవాదులు, చెడ్డ ఉగ్రవాదులు ఉన్నట్టే మంచి సైనిక నాయకులు, అంత మంచివారు కానివారు కూడా ఉంటారని, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించిన విషయం విదితమే.

# మూసీకి మహర్దశకు ముహూర్తం ఫిక్స్

పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ప్రక్షాళన మాత్రమే కాదని, నదీ పరివాహ ప్రాంతంలో "నైట్ ఎకానమీ"ని అభివ ృద్ధి చేసే మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. రక్షణ శాఖ కూడా ఈ ప్రాజెక్టుకు 55 ఎకరాల భూములను బదలాయించేందుకు ప్రాధమికంగా అంగీకరించిందని, మరో వంద ఎకరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందని చెప్పారు.

### మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ఐదు దశలుగా చేపట్టేందుకు అధ్యయనం

ఐదేళ్ల పాటు సేవలందించేందుకు మూడు అంతర్జాతీయ కంపెనీల కన్సార్షియమ్ తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ఐదు దశలుగా చేపట్టేందుకు అధ్యయనం చేస్తున్నారని అన్నారు. మొదటి దశలో ఉస్మాన్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు, అలాగే హిమాయత్ సాగర్ నుంచి బాపూ ఘాట్ వరకు "వి" ఆకారంలో 21కిలోమీటర్ల పరివాహ ప్రాంతాన్ని మొదటిదశలో అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేస్తున్నట్టు చెప్పారు.

### మాది ఓపెన్ అజెండానే.. సీఎం చెప్పిందిదే

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు వల్ల సామాన్య ప్రజలకు, పేదలకు ఎలాంటి నష్టం జరగకుండా అత్యధిక పరిహారాన్ని ఇచ్చి, అత్యుత్తమ వసతులు కల్పిస్తూ, పునరావాసం కల్పించేందుకు, ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని స్పష్టం చేశారు. ఈ విషయమై శాసనసభ్యులు తగిన సూచనలు, సలహాలు ప్రభుత్వానికి ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వానిది ఓపెన్ అజెండానే తప్ప, ఏ అంశాన్ని దాచిపెట్టడంలేదని స్పష్టం చేశారు.

### గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై వచ్చే బడ్జెట్ సెషన్ సమయానికి శాసనసభ్యులకు మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కాగా, ఈ పథకంలో భాగంగా పాతనగరం సమీపంలోని మీరాలం ట్యాంక్ పై 450కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణ పనులు చేపట్టినట్టు, ఈ పనులు రెండేళ్లలో పూర్తవుతాయని పేర్కొన్నారు. పాతనగరాన్ని ఒరిజినల్ నగరంగా పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ను నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడతామని స్పష్టం చేశారు.

# ఇది ముమ్మాటికీ కుట్రే

ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాల్లో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వాటాను దెబ్బతీసేందుకు చంద్రబాబు కుట్ర పన్నారని ఆరోపించారు. 2025 జూలై 16న రేవంత్, చంద్రబాబు మధ్య కుదిరిన అంగీకారం ప్రకారమే నీటి వాటాల పంపిణీకి కేంద్ర జలశక్తి శాఖ కమిటీని ఖరారు చేసిందని హరీశ్ రావు పేర్కొన్నారు. "ఈ కమిటీ ఏర్పాటులోనూ తెలంగాణకు అన్యాయం జరిగింది. ఏపీ కమిటీలో ఇద్దరు ఐఏఎస్‌లు, ఇద్దరు అనుభవజ్ఞులైన ఇంజినీర్లు ఉంటే, తెలంగాణ కమిటీలో ముగ్గురు ఐఏఎస్‌లు, ఒక్క ఇంజినీరింగ్ అధికారినే నియమించారు. మన రాష్ట్రం తరపున నీటిపారుదల రంగంలో అనుభవం లేని అధికారిని నియమించడం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల్లో నీటి పంపకాలు పూర్తి చేయడమంటే నల్లమల సాగర్‌కు ఆమోదముద్ర వేయడమేనని, ఇది ఉద్దేశపూర్వకంగా ఏపీకి మేలు చేసే చర్యేనని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం 2025 డిసెంబర్ 11న టెండర్లకు చివరి తేదీ ప్రకటిస్తే, తెలంగాణ ప్రభుత్వం గడువు ముగిసిన తర్వాత డిసెంబర్ 16న సుప్రీంకోర్టుకు వెళ్లడమే రేవంత్ రెడ్డి కుట్రకు నిదర్శనమని హరీశ్ రావు అన్నారు. "టెండర్ ప్రక్రియ మొదలైన వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చి ఉంటే, ఐఐసీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు టెండర్ ఖరారయ్యేది కాదు. ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేసి ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపింది. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి తెలంగాణకు చేసిన ద్రోహమే" అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి కమిటీ

ఇంజినీర్, అలాగే సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజినీర్ ఇందులో సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు రెండు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన ఉన్నతాధికారులను కూడా ఈ కమిటీలో భాగస్వామ్యం చేశారు. వివాదాస్పద ప్రాజెక్టులు , నీటి పంపకాలపై ఈ కమిటీ ఇచ్చే నివేదిక రెండు రాష్ట్రాల మధ్య జల జగడాలను ముగించడానికి మార్గం చూపనుంది.

### ఎవరెవరు ఉంటారంటే.?

ఈ కమిటీకి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ నాయకత్వం వహిస్తారు. ఇందులో కీలక బాధ్యతలు నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాలు. కేంద్రానికి చెందిన ప్రతినిధులను సభ్యులుగా నియమించారు. రాష్ట్రాల ప్రతినిధులు: తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) ఛైర్మన్లు. జాతీయ నీటి అభివఅద్ధి సంస్థ (ఎన్డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) కి చెందిన చీఫ్ ఇంజినీర్లు సభ్యులుగా ఉంటారు.

### కమిటీ ప్రధాన లక్ష్యాలు

ఈ కమిటీ ప్రధానంగా రాష్ట్ర విభజన చట్టం-2014లోని సెక్షన్ 89 ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలపై దఅష్టి సారిస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల నికర పంపిణీ, శ్రీశైలం , నాగార్జునసాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల వద్ద టెలిమెట్రీ వ్యవస్థల ఏర్పాటు, ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతల బదిలీ వంటి అంశాలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ముఖ్యంగా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ , పోలవరం వంటి వివాదాస్పద అంశాలపై సాంకేతిక నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

### ప్రాధాన్యత, పర్యవసానాలు

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి , ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన భేటీలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. గతంలో ట్రిబ్యునళ్లలో విచారణలు ఏళ్ల తరబడి సాగగా, ఇప్పుడు ఈ సాంకేతిక కమిటీ ద్వారా త్వరితగతిన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు, గోదావరి బోర్డు కార్యాలయాన్ని తెలంగాణకు తరలించే ప్రక్రియపై కూడా ఈ కమిటీ సమన్వయం చేయనుంది. ఈ కమిటీ నిర్ణయాలు రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేకూర్చడంతో పాటు, అనవసరమైన రాజకీయ ఘర్షణలను తగ్గించగలవని కేంద్రం ఆశిస్తోంది.

# ఎంపీ ప్రియాంక చతుర్వేది లేఖ ఎఫెక్ట్

చేసింది. ఐటీ చట్టం-2000, ఐటీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) నిబంధనలు-2021ను 'ఎక్స్' సరిగ్గా అమలు చేయడం లేదని కేంద్రం పేర్కొంది. ముఖ్యంగా అశ్లీల, అసభ్య, పోర్నోగ్రాఫిక్, బాలలపై దౌర్జన్యానికి సంబంధించిన కంటెంట్ విషయంలో తగిన నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొంది. నకిలీ ఖాతాలతో గ్రోక్ ఏఐని ఉపయోగించి మహిళల ఫొటోలు, అసభ్యకర వీడియోలు స ృష్టిస్తున్నట్లు పేర్కొంది. ఈ దుర్వినియోగం మహిళల గౌరవం, గోప్యత, భద్రతను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని స్పష్టం చేసింది. కేవలం నకిలీ ఖాతాలకే పరిమితం కాకుండా, నిజమైన ఖాతాలపై ఉన్న మహిళల చిత్రాలను కూడా ఏఐ ప్రాంప్ట్‌ల ద్వారా విక ృతంగా మార్చి ప్రచారం చేస్తున్నారని నోటీసులో పేర్కొంది. 'ఎక్స్'లో అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని పేర్కొంది. అసభ్యకర కంటెంట్‌ను వెంటనే తొలగించాలని, ఆధారాలను తారుమారు చేయవద్దని స్పష్టం చేసింది. అభ్యంతరకర కంటెంట్, యూజర్లు, అకౌంట్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఏఐ గ్రోక్‌ను ఉపయోగించి మహిళల చిత్రాలను మారిఫేంగ్ చేస్తున్నారని శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది కేంద్రానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఎక్స్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరిన నేపథ్యంలో కేంద్రం నోటీసులు జారీ చేయడం గమనార్హం.

## అమరావతి నిర్మాణ పనుల్లో

# మరో కీలక అడుగు

నదిలోకి తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు కింద సర్వే, డిజైన్, నిర్మాణంతో పాటు తదుపరి 15 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలను కూడా సదరు సంస్థే చూసుకోనుంది. ప్రపంచ బ్యాంక్ మరియు ఆసియా అభివఅద్ధి బ్యాంకుల నిధుల సహాయంతో సిఆర్డిఏ ఈ పనులను పర్యవేక్షించనుంది.

### రాజధాని గ్రామాల అభివృద్ధిపై సర్కార్ ఫోకస్

మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన ల్యాండ్ పూలింగ్ గ్రామాల అభివఅద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దఅష్టి సారించింది. రాజధాని జోన్-8 పరిధిలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం, పెనుమాక మరియు ఉండవల్లి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 1358 కోట్లతో పనులను చేపట్టనుంది. ఈ బఅహత్తర పనుల కోసం మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థ ఎల్ 1 బిడ్డర్‌గా నిలవడంతో ప్రభుత్వం ఆ సంస్థకు కాంట్రాక్టును ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

### రోడ్లు, మెరుగైన మౌలిక వసతుల కల్పన

ఈ అభివఅద్ధి పనుల్లో భాగంగా సంబంధిత గ్రామాల్లోని లేఅవుట్లలో అత్యాధునిక రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా వ్యవస్థ, మురుగునీటి పారుదల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు విద్యుత్, ఐసీటీ కోసం ప్రత్యేక యుటిలిటీ డక్ట్‌లు, పునర్వినియోగ వాటర్ లైన్లు, ఎస్టీపీ, అవెన్యూ ప్లాంటేషన్ వంటి పనులను కూడా పూర్తి చేయనున్నారు. సిఆర్డిఏ ద్వారా నిధులను సమకూర్చుతూ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

## దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే

ప్రతిపాదనల్లో నాలుగో వంతు వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కాయి. ఇది రాష్ట్ర పారిశ్రామికాభివ ృద్ధిలో ఒక చారిత్రాత్మక విజయంగా ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ఇన్వెస్టర్లలో గొప్ప నమ్మకాన్ని కలిగించింది. గతంలో కేవలం అనుమతులకే పరిమితమైన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో, ఇప్పుడు అనుమతులతో పాటు పరిశ్రమల స్థాపనలో వేగాన్ని జోడించడం వల్ల గూగుల్, రిలయన్స్, అదానీ, రాయ్‌డెన్ ఇనోటెక్ వంటి దిగ్గజ సంస్థలు వేల కోట్ల పెట్టుబడులతో ఏపీకి క్యూ కడుతున్నాయి. ముఖ్యంగా డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, ఐటీ రంగాల్లో ఏపీ అగ్రగామిగా నిలవడం ఈ గణాంకాల ద్వారా స్పష్టమవుతోందని నారా లోకేష్ చెబుతున్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేయనున్న ఏఐ డేటా హబ్, కర్నూలులో డ్రోన్ సిటీ , అమరావతిలో క్వాంటం వ్యాలీ వంటి మెగా ప్రాజెక్టులు రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దౌత్యం, లోకేష్ పారిశ్రామిక అనుకూల ప్రసంగాలు గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయి. దేశంలోని సగటు పెట్టుబడుల వ ృద్ధి రేటు కంటే ఆంధ్రప్రదేశ్ వ ృద్ధి రేటు చాలా రెట్లు ఎక్కువగా ఉందని ఈ నివేదికలు నొక్కి చెబుతున్నాయని ప్రభుత్వ వర్గాలంటున్నాయి. నారా లోకేష్ చేసిన ఈ ట్వీట్ ఆంధ్రప్రదేశ్ మళ్లీ పారిశ్రామికంగా పుంజుకుందని చెప్పడమే కాకుండా, దక్షిణాదిలో పెట్టుబడుల రాజధానిగా ఎదిగిందని చాటుతోంది. దేశంలోనే అతిపెద్ద పెట్టుబడులను దక్కించుకోవడం ద్వారా, రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఖమ్మం జిల్లాలో కాలువలో

# పడిపోయిన స్కూల్ బస్సు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేష్‌పాడు సమీపంలో ఓ స్కూల్ బస్సు అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 20 మంది విద్యార్థులు గాయపడగా, వారిని ఆస్పపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయాని చెందిన బస్సు శుక్రవారం పాఠశాల వేళలు ముగిసిన తర్వాత విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్లేందుకు బయలుదేరింది. బస్సులో దాదాపు 100 మంది వరకు విద్యార్థులు ఉన్నట్టుగా తెలుస్తోంది. బస్సులో ఉన్న విద్యార్థులు గణేష్‌పాడు, ఎల్ఎస్ బంజర, కేఎం బంజర, మార్లకుంట, ముత్తుగూడెం గ్రామాలకు చెందినవారు.అయితే స్కూల్ బస్సు గణేష్‌పాడు గ్రామ శివారులోకి రాగానే అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఇందుకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే పోలీసులు, విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. గాయపడిన విద్యార్థులను వెంటనే పెనుబల్లి, తిరువూరు ( ఏపీలో ఎన్టీఆర్ జిల్లా)లోని ప్రైవేట్ ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం తరలించారు. విద్యార్థులను ఆస్పత్రులకు తరలించడంలో స్థానికులు కూడా సహాయంగా నిలిచారు.అయితే ఈ ప్రమాదానికి డ్రైవర్ అతి వేగం ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. అలాగే బస్సులో పరిమితికి మించి విద్యార్థులు ఉన్నారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని కూడా చెబుతున్నారు. మరోవైపు కెపాసిటీకి మించి బస్సులో విద్యార్థులను ఎలా ఎక్కిస్తారని ప్రశ్నిస్తున్నారు.అయితే బస్సు పడిన కాలువలో ప్రస్తుతం నీళ్లు లేవని నీళ్లు ఉండి ఉంటే ఊహించని ఘోరం జరిగేదని అన్నారు. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరా తీశారు. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులకు సరైన వైద్య చికిత్స అందేలా చూడాలని సబ్-కలెక్టర్, ఏసీపీలను మంత్రి తుమ్మల ఆదేశించారు.

# ఐబొమ్మ రవి విచారణలో కొత్త ట్విస్ట్

జరిగిపోయేదట. కేసు విచారణలో భాగం ఐబొమ్మ రవి వద్ద కీలక విషయాలు రాబట్టిన పోలీసులు, టెక్నికల్ ఆధారాలతో కోర్టు ముందుంచినట్లుగా తెలుస్తోంది. కొత్తగా విడుదలైన సినిమాలను కొనేందుకు టెలిగ్రామ్ యాప్‌ను ఉపయోగించేవాడని విచారణలో వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కో సినిమాకు వందల డాలర్లు చెల్లించేవాడట. పెద్ద హీరోల సినిమాలైతే 500 డాలర్ల వరకూ చెల్లించి కొనుగోలు చేశాడట. చిన్న సినిమాలకు 100 నుంచి 200 డాలర్లు చెల్లించేవాడని తెలుస్తోంది. ప్రింట్ క్వాలిటీ ఆధారంగా ధరలు డిసైడ్ చేసేవాడని తెలుస్తోంది.

### జల్సాలకు ఖర్చులు

ఐబొమ్మ రవి నేర చరిత్ర ఐబొమ్మతో మాత్రమే మొదలు కాలేదని తాజాగా వెలుగు చూసింది. చిన్నపట్టి నుంచి పైరసీ బుద్ధి అలవాటు చేసుకున్నాడు, తన స్నేహితుల సర్టిఫికేట్స్‌ను దొంగిలించేవాడట. ఇదే చేతి వాటానికి అలవాటు పడ్డ రవి, తన ప్రాణ స్నేహితులైన ప్రహ్లాద్, అంజయ్య సర్టిఫికేట్లను సైతం వారికి తెలియకుండా చోరీ చేయడంతో పాటు, వాటి సహాయంతో పాన్ కార్డు పొందడ, బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసాడు. మొత్తంగా 7 బ్యాంక్ అకౌంట్ల ద్వారా పైరసీ సినిమా లావాదేవీలు నడిపించిన రవి, 13కోట్ల రూపాయలు సంపాదించి, వచ్చిన డబ్బులో 10కోట్లు రూపాయలను పూర్తిగా తన వ్యక్తిగత జల్సాలకు ఖర్చు చేశాడట. అకౌంట్‌లో మిగిలిన 3కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేసిన పోలీసులు, మిగతా స్థిరాస్తి వివరాలను రాబట్టే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

### లావాదేవీల్లో చాలా జాగ్రత్త

పైరసీ సినిమాల కొనుగోలుకు డబ్బు చెల్లించేందుకు సైతం ఎవరికి, ఏమాత్రం అనుమానం రాకుండా చాకచక్యంగా వ్యవహరించాడు. ఆరు పేమెంట్ గేట్‌వేల ద్వారా పైరసీ సినిమాల కొనుగోలుకు నగదు లావాదేవీలు నడిపినట్లు తెలుస్తోంది. ఎక్కువ మొత్తంలో నగదు బదిలీలు, ఏడు అకౌంట్ పిన్ నెంబర్లు ఇలా గందరగోళంలో ఏకంగా ఆయా అకౌంట్ల పాస్ వర్డ్ సైతం మర్చిపోయాడట. రంగారెడ్డి జిల్లాలో ఓ అడ్రస్‌తో సుపీరియర్ ఇండియా, హాస్టిల్ ఇన్, ఈఆర్ ఇనోటెక్ అనే మూడు కంపెనీలను ఏర్పాటు చేశాడు.

### ట్యాక్స్ ఎగ్గొట్టేందుకు వేషాలు

కూకట్‌పల్లిలోని ఉషాముళ్లపూడికి సమీపంలో ఐబొమ్మ వెబ్ సైట్ ఆఫీస్ నిర్వహించడంతోపాటు, పది మంది సిబ్బందిని కూడా నియమించుకున్నట్లు విచారణలో బయటపెట్టాడు. ఆన్ లైన్ బెట్టింగ్ ప్రమోషన్ల ద్వారా ఒకే రోజు కోటి డబ్బై ఎనిమిది లక్షల రూపాయలు అకౌంట్‌లో పడ్డాయి. ఇంత మొత్తంలో అకౌంట్‌లో డబ్బు ఉంటే ట్యాక్స్ కట్టాలనే ఉద్దేశ్యంతో వాటిలో 90 లక్షల రూపాయలు తన సోదరి పంపాడు. ఇలా టాక్స్ ఎగ్గొట్టేందుకు ఐబొమ్మ నిందితుడు రవి వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. వ్యక్తులను , వ్యవస్థలను ఎలా వాడుకోవాలో తెలిసిన రవి, డబ్బు సంపాదన లక్ష్యంగా అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కడమే కాదు, ఆధారాలు ఉన్నాయంటూ ఎదురు ప్రశ్నించడం అలవాటుగా మార్చుకున్నాడు.

# మీరు రాకుంటే కష్టం నాన్న

ఉరి తీయాలని ఘాటుగా స్పందించారు. అంతేకాకుండా పాలమూరు ప్రాంతానికి రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారన్నారు. ఉద్యమ నాయకుల గురించి ఇలా ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని చెప్పారు. ఈ సందర్భంగా ఇకనైనా కేసీఆర్ మౌనం వీడాలని కవిత కోరారు.

### అధికార పక్షం నోరు మూయించాలి..

ప్రస్తుతం జరగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ పాల్గనాలని కవిత కోరారు. అసెంబ్లీ వేదికగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా వచ్చి మాట్లాడితేనే బాగుంటుందని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా జలాలపై కేసీఆర్ మాట్లాడి అధికార పక్షం నోరు మూయించాలని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీడర్లను మరోసారి టార్గెట్ చేశారు కవిత. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో అక్రమాలకు పాల్పడిన వారిని డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా చేయడం అన్యాయమని హరీశ్ రావును ఉద్దేశించి విమర్శించారు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఇచ్చారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ మనుగడ సాగించాలంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నారు కవిత.

### పిల్ల కాకులకేం తెలుసు..

నదీ జలాల విషయాన్ని పిల్లకాకులకు వదిలేయవద్దని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి కల్వకుంట్ల కవిత అన్నారు. అంతేకాకుండా ఆర్థిక శాఖలో ఒక్కో ఫైల్ 9 నెలలుగా పెండింగ్‌లో ఉందని విమర్శించారు. ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు శాశ్వతంగా తెలంగాణ నీళ్లు ఎత్తుకెళ్లాలని చూస్తున్నారని ఆంధ్ర నేతలకు ఉన్న ఐక్యత తెలంగాణలో లేదని కవిత ఘాటుగా విమర్శించారు. ఇక భవిష్యత్తులో తెలంగాణ జాగృతి మళ్లీ యాక్టివ్ అయితే బీఆర్ఎస్‌కు గడ్డుకాలం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. అందుకే పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కేసీఆర్‌పైనే ఉందని తేల్చి చెప్పారు.

### అందుకే అసెంబ్లీకి వచ్చాను

కాగా, తాను ఎమ్మెల్సీ పదవికి సెప్టెంబర్ 3వ తేదీనే రాజీనామా లేఖ సమర్పించానని చెప్పిన కవిత, దాన్ని ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరేందుకు అసెంబ్లీకి వచ్చానని చెప్పారు. మండలిలో చివరిసారిగా మాట్లాడేందుకు అనుమతి కోరానని తెలిపారు.

# బీఆర్ఎస్ అసెంబ్లీ బహిష్కరణ

ఆరోపించారు. ఈ సభలో అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా ఎమ్మెల్యేలందరికీ సమాన హక్కులు ఉంటాయని ఆ హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్ పై ఉందన్నారు. మా గొంతు నొక్కుతున్నప్పుడు, మా హక్కులకు భంగం కలుగుతున్నప్పుడు స్పీకర్ ప్రతిపక్షాన్ని రక్షించాలన్నారు.బీఏసీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు కనీసం 7 రోజుల పాటు నడుపుతామని అందరి సమక్షంలో నిర్ణయించాము. ఆ తర్వాత అవసరాన్ని బట్టి మళ్ళీ బీఏసీ మీటింగ్ పెట్టి పొడిగింపుపై నిర్ణయిద్దామని అనుకున్నాం. కానీ ఆశ్చర్యకరంగా బీఏసీ మినిట్స్ లో ఆ ఏడు రోజుల ప్రస్తావన ఎందుకు పొందుపరచలేదు. సభలో తీసుకున్న నిర్ణయానికి మినిట్స్ లో పొంతన లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. సభలో జరగబోయే బిజినెస్ గురించి, అజెండా కాపీలను తెల్లవారుజామున 2, 3 గంటలకు పంపిస్తున్నారు. సభ్యులు ఎప్పుడు నిద్రలేవాలి, ఎప్పుడు చదువుకోవాలి సబ్జెక్ట్ మీద ఎప్పుడు ప్రిపేర్ అవ్వాలని హరీష్ రావు ప్రశ్నించారు. సభ ప్రారంభానికి కనీసం 24 గంటల ముందు ఎజెండాను సభ్యులకు పంపాలనేది ఈ సభ ఆనవాయితీ అని గుర్తు చేశారు.ఆ సాంప్రదాయాన్ని ఎందుకు పాటించడం లేదు. దీనివల్ల అర్ధవంతమైన చర్చకు ఆస్కారం లేకుండా పోతోందన్నారు. మేము ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై మాట్లాడుతుంటే మాకు సమాధానం చెప్పాల్సింది పోయి, సభా నాయకుడిగా ఉన్న ముఖ్యమంత్రి లేచి సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించారు. మేము అడిగిన ఏ ఒక్క పాయింట్‌కు సీఎం దగ్గర క్లారిఫికేషన్ లేదు. పైగా మాకు మైక్ ఇవ్వకుండా, మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అసంతఅప్తి వ్యక్తం చేశారు. ప్రొటెస్ట్ చేయడం సభ్యుడి హక్కు. మాకు మైక్ ఇవ్వకపోవడం ముమ్మాటికీ సరికాదన్నారు. మూసీ నది కంపు కంటే ముఖ్యమంత్రి గారి మాటల కంపు ఎక్కువగా ఉంది. సభా నాయకుడి హోదాలో ఉండి ఆయన మాట్లాడుతున్న భాష వినడానికే చాలా కష్టంగా, అసహ్యంగా ఉందన్నారు. ఆ తర్వాత నొక్కుతున్న స్పీకర్ పక్షపాత వైఖరిపై అసెంబ్లీ నుంచి బయటకు వచ్చి గన్పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన వ్యక్తం చేశారు. సభను బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. మంగళవారం సభలో పీపీటీ ఉన్నందున బీఆర్ఎస్ హాజరు కాకపోతే కాంగ్రెస్ వాదన మాత్రమే వినిపించే అవకాశం ఉంది.

# ఐదు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

ఈ సవరణలు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**ప్రవేశపెట్టిన కీలక బిల్లులు..**

**మున్సిపల్ అండ్ జీహెచ్ఎంసీ సవరణ బిల్లులు:**

నగర పాలనలో మరింత పారదర్శకత కోసం తెలంగాణ మున్సిపాలిటీల నాలుగో సవరణ బిల్లుతో పాటు జీహెచ్ఎంసీకి సంబంధించిన రెండు సవరణ బిల్లులను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు. ఇవి స్థానిక సంస్థల అధికారాలు, పరిపాలనా విధివిధానాలను మెరుగుపరచడానికి ఉద్దేశించినవిగా పేర్కొన్నారు.

**ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు:**

రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ప్రైవేట్ వర్సిటీల నిర్వహణలో మార్పులు చేస్తూ ఈ బిల్లును ఆమోదించారు.

**మోటార్ వాహనాల పన్ను సవరణ బిల్లు:**

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. వాహనాల పన్నుల క్రమబద్ధీకరణ దీని ప్రధాన ఉద్దేశం. మున్సిపల్ పరిపాలనను పటిష్టం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో మెరుగైన సేవల కోసం గ్రేటర్ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజించే యోచనలో ఉన్నామని దీనిపై అందరి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలిస్తామని, భవిష్యత్తులో కేవలం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేసి నగరం నలుమూలలా విస్తరిస్తామన్నారు. గత ప్రభుత్వం సిబ్బంది లేకుండానే జిల్లాలను పెంచిందని, తమ ప్రభుత్వం వచ్చాక ఖాళీలను భర్తీ చేస్తోందని వివరించారు. మూసీ పునరుజ్జీవంపై సభ్యుల సూచనలు స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

## పేద కుటుంబానికి "98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్" రూ.12 వేలు ఆర్థిక సహాయం



**వేములవాడ(ప్రశ్న న్యూస్)** కోనరావుపేట మండలం,మామిడిపల్లి గ్రామానికి చెందిన బూరుగుల (లద్ద బండ) నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మఅతి చెందడంతో, వారి పేద కుటుంబానికి "98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో శుక్రవారం రూ.12 వేలు చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేసింది.నరేందర్ స్నేహితుడు ఎక్కలదేవి శ్రీనివాస్ అభ్యర్థనపై స్పందించిన ట్రస్ట్ సభ్యులు గ్రామానికి వెళ్లి సహాయం చేశారు. నరేందర్ గతంలో వేములవాడ ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హింగే శివం, బాయి సుమన్ శర్మతో పాటు గ్రామస్తులు పాల్గన్నారు. అవసరంలో ఉన్నవారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.దాతలు ఎవరైనా 9573768834 / 9989060856 / 9490636736 లలో ఫోన్ పే/ గూగుల్ పే ద్వారా ఆర్థికసాయం అందించాలని కోరారు.

## మహబూబ్నగర్ జిల్లాలో జనవరి 2 నుండి జనవరి 31, 2026 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు

**- ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే చర్యలు :**

**- జిల్లా ఎస్పీ డి. జానకి,**



**మహబూబ్నగర్** జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడుటకు, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా జనవరి 2, 2026 ఉదయం 6 గంటల నుండి జనవరి 31, 2026 సాయంత్రం 6 గంటల వరకు భారత పోలీస్ చట్టంలోని 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలవ్యవధిలో జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాలు, ప్రజాస్థలాలు, రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాలలో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను నిరోధించేందుకు ఈ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సమయంలో ఐదుగురికి మించి గుంపులుగా కూడరాదు. ఆయుధాలు, కర్రలు, రాళ్లు, ఇతర ప్రమాదకర వస్తువులతో తిరగరాదు. అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించరాదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నినాదాలు, చర్యలు నిషేధించబడతాయని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, చట్ట నిబంధనలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## తేలికపాటి గూడ్స్ వాహనాలకు లైఫ్ టాక్స్

**హైదరాబాద్** ఫోర్ వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేది. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్ కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం అయన శాసనసభలో మాట్లాడుతూ ఇది కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీ పై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలకు 2 వేలు లైట్ మోటార్ వాహనాలకు 5 వేలు , హెవీ వాహనాలకు 10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించడం జరుగుతుంది. ఆటో లు ,ట్రాక్టర్ ట్రైలర్లకు ఇది వర్తించదని అన్నారు. తెలంగాణ డీజీపీ మీడియా సమావేశంలో ఒక ప్రకటన చేశారు మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్నాయనీ తెలిపారు. జనవరి 1 నుండి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం జరుగుతుంది.. మేము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో అఫిడవిట్ తీసుకురావాలి. ఇందు కోసం విద్యా శాఖ ,సంక్షేమ శాఖ పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

## సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు

సీనియార్టీ జాబితాను విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్లు.



**పత్తికొండ/తుగ్గలి:** కర్నూల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాధికను వెల్ఫేర్ అసిస్టెంట్లు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.పత్తికొండలోని సమీకృత సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము నందు పదవ తరగతి విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం విద్యార్థులతో ముచ్చటించి, విద్యార్థులకు సలహాలు సూచనల వంటి విలువైన విషయాలను డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం కర్నూలు జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ అసోసియేషన్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, వెల్ఫేర్ అసిస్టెంట్ కు సంబంధించిన సీనియార్టీ జాబితాను విడుదల చేయడం పట్ల వెల్ఫేర్ అసిస్టెంట్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డిడి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెల్ఫేర్ అసిస్టెంట్స్ అందరూ చాలా బాగా పనిచేస్తున్నారని,గ్రామస్థాయిలో గ్రామాల అభివృద్ధిలోను మరియు ప్రజలకు పథకాలు అందజేయడంలోను వెల్ఫేర్ అసిస్టెంట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి మరియు ఫీజు రియంబర్స్మెంట్ గురించి ఆమె వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరికీ వెల్ఫేర్ అసిస్టెంట్ అసోసియేషన్ తరపున శాలువా మరియు పుష్పగుచ్ఛముతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ బాబు, మద్దిలేటి,లీలావతి,వెంకట్ రాముడు మరియు హాస్టల్ వార్డెన్స్ మరియు వెల్ఫేర్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన్కల్ గ్రామంలో బండారు దత్తాత్రేయ పర్యటన

**మేడ్చల్** మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మేడ్చల్ మండలంలోని నూతన్కల్ గ్రామంలో పర్యటించారు. ఎల్లంపేట్ మునిసిపల్ పరిధిలోని గ్రామంలలో ఆర్ 1 జోన్ ను ఎత్తేసి మల్టీపుల్ జోన్ గా ఏర్పాటు చేయాలనీ రైతులు బండారు దత్తత్రేయ కు విజ్ఞప్తి చేశారు.
??ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు కు అనుకోని ఉన్న రైతుల భూములకు సర్వీస్ రోడ్డు ఫుట్ పాత్లను తొలగించి రోడ్డు పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని దత్తాత్రేయ కోరారు. సర్వీస్ రోడ్డులను కొన్ని చోట్ల రైల్వే గేట్ల కారణంగా అసంపూర్తిగా వదిలేయడంతో రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వెంటనే వాటిని పూర్తి చేయాలనీ అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రైతులకు రుణమాఫీ వాగ్దానాన్ని వంద శాతం చేయాలనీ డిమాండ్ చేసారు. మహానగరానికి కన్వెర్షన్ జోను లను కొత్తగా ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు. హైదరాబాద్ మహా నగరంగా అభివృద్ధి చెందుతున్న క్రమమంలో కొత్త హెచ్ఎండీయే మాస్టర్ ప్లాన్ ను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన దత్తాత్రేయ

**సికింద్రాబాద్** రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వాళ్ళం అవుతామని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాం చందర్ రావు పేర్కొన్నారు. నారపురాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరానికి బండారు దత్తాత్రేయ, ఎన్ రామచంద్రరావు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు కె. మాధవి లత ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని దానాలలో కెల్లా రక్తదానం చాలా గొప్పదని రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒకరి ప్రాణాలు నిలబడతాయని అన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు ఊరట

**- ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ**

**మంగళగిరి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చూస్తుందని ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం 18 నెలలుగా సుపరిపాలనను అందిస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా.. ఇవ్వని హామీలను కూడా రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు అనుభవించిన కష్టాలు, బాధలు, దౌర్జన్యానికి గురైన స్థితికి గురయ్యారు. జగన్ రెడ్డి పాలనలో రాజ్యాంగ పాలనకు బదులుగా అప్రజాస్వామికంగా, దౌర్జన్యంగా పాలన సాగించారు. విసుగు చెందిన ప్రజలు కూటమికి 164 సీట్ల భారీ మెజార్టీతో విజయం కట్టాబెట్టారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిగా మార్చేశాడు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థ పూర్తిగా నాశనం చేసేశాడు. అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురై అగమ్యగోచరమైన పరిస్థితి నెలకునేలా చేశాడు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం వేశాడు. కానీ, జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవట్లేదు.. ప్రజలను అన్యాయం చేస్తుంది.. వారి దొంగల ముఠాను దుష్ప్రచారం చేయిస్తున్నాడు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా కూడా ప్రజలు ఎవరూ కూడా పట్టించుకునే స్థితిలో లేరు. ట్రూ అప్ ఛార్జీల పేరు రూ.4,492 కోట్ల భారాన్ని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వాన్ని వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరిన కూడా దానిని అమోదించలేదు. ప్రజలపై అధిక భారం పడకూడదనేదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆలోచన. అందులో భాగంగానే ట్రూఅప్ ఛార్జీలు రూ. 4,492 కోట్లను ప్రజలపై భారం పడకుండా చేసి నూతన సంవత్సర రాష్ట్ర ప్రజలకు కానుకగా అందజేశారు. జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్ల చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ రెడ్డి పాలనలో రూ.5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తుంది. గత ఐదేళ్ల పాలనలో ఛార్జీలు పెంచి.. కమిషన్ల కోసం అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి ప్రజలపై భారం మోపారు. రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే కొనుగోలు చేస్తుంది. గత ప్రభుత్వ పాలనలో మీ జేబులు నింపుకునేందుకు, కమిషన్ల కోసం కక్కుర్తి పడి రాష్ట్ర ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారే తప్ప.. ప్రజలను పట్టించుకున్న పాపానపోలేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా చేశారు.. అక్రమ కేసులు పెట్టారు.. పెట్టుబడులను తరిమికొట్టారు. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. ఎక్కడ కూడా ప్రజాస్వామ్యబద్ధ పాలన అనేది కనిపించలేదు. ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఒక పక్క రాజ్యాంగబద్ధ పరిపాలన అందిస్తునే.. మరోపక్క జగన్ రెడ్డి ముఠా చేస్తున్న చరమగీతం పాడుతూ.. మరోపక్కా ప్రజల మీద పడ్డ ఆర్థిక భారాలను తగ్గిస్తున్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా మలిచేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అనేక విద్యుత్ సంస్కరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. అదే విధంగా రాష్ట్రంలో సోలార్, పవన విద్యుత్ లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్టాప్లు, బీసీలకు రూ.20 వేలు అధిక సబ్సిడీతో సోలార్ రూఫ్టాప్లు అందజేస్తున్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో కేవలం 15 శాతం హామీలను మాత్రమే అమలు చేసిన విషయాన్ని మరిచిపోయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 90 శాతం హామీలను అమలు చేస్తే.. జగన్ రెడ్డి ప్రెస్మీట్లు పెట్టి కూటమి ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో అరాచక, కక్ష్యసాధింపు చర్యలు తీసుకుంటున్నారని ప్రజలను మభ్య పెట్టే విధంగా పన్నాగాలు పన్నుతున్నాడు. కానీ, ప్రజలేవరూ కూడా ఇటువంటి చర్యలను నమ్మే సిత్థిలో లేరని గ్రహించలేకపోతున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అమోధయోగ్యమైన పాలన అందిస్తు.. సంక్షేమంతో పాటుగా రాష్ట్ర అభివృద్ధిని కూడా సమాపాలల్లో ముందుకు తీసుకువెళ్తున్నారు. అదే విధంగా ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అమలు చేసి చూపించారు. అలాగే రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నారు. దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగాలకు ఉద్యోగాలు లభిస్తాయి. రాజధాని అమరావతి పనులు శరవేగంగా సాగుతున్నాయి.

పోలవరం పనులుగా జోరుగా సాగుతున్నాయి. ఇలా ఇన్ని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న మద్దతును చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి అతని ముఠా బులుగు మీడియా అండ చూసుకుని ఎన్ని రకాలుగా దుష్ప్రచారం చేయాలో చేస్తున్నారు. 2029 ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ దాటగానే రప్పా.. రప్పా అంటున్నారు.. కానీ, గత ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డి విధ్వంసక, అవినీతి, అరాచక పాలనను.. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పాలనను చూసిన ప్రజలు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయమమైపోయింది" అని అన్నారు.

## అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారు

**- వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలి**

**- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ**

**హైదరాబాద్** ;మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో యూరియా సంక్షోభంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన

**- యూరియా కొరతకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని శాసనసభలో నిరసన**

**హైదరాబాద్** రాష్ట్రంలో యూరియా సంక్షోభంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. యూరియా కొరతకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని శాసనసభలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌ల్లో దొరుకుతుందా?, కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిందని ప్లకార్డులు ప్రదర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్‌ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో వెంటనే చర్చ జరపాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానం పెట్టారు.

## జడ్పీటీసీపై దాడి

**అనంతపురం** వైసీపీ జడ్పీటీసీపై టీడీపీ నేతలు కర్రలు, రాళ్లతో కొట్టారు. ఈ ఘటన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం యల్లనూరులో చోటు చేసుకుంది. న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటున్న వైసీపీ నేతలపై టీడీపీ నేతలు దాడి చేసినట్లు సమాచారం. టీడీపీ నేతల దాడికి నిరసనగా వైసీపీ నేతలు ధర్నా చేశారు.యల్లనూరు పోలీస్ స్టేషన్ వద్ద వైసీపీ నేతలు బైఠాయించి నిరసన తెలిపారు. జడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి సహా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాక్ అవుట్

**హైదరాబాద్** తెలంగాణా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా ప్రతిపక్ష, అధికార కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం జరిగింది.ముందుగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ పనుల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హరీశ్‌రావు హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణకు అసలు బడ్జెట్ ఎంత? దానికి ఎక్కడి నుంచి డబ్బులు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**అనంతపురం** అనంతపురం మడకశిర మండలం అగ్రంపల్లి గ్రామం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో గూడ్స్ వాహనాన్ని ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వాహనాల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

## కర్ణాటక మాజీ మంత్రి, గాలి జనార్దన్ రెడ్డిపై హత్యాయత్నం

**ఆయన ఇంటి వద్దే కాల్పులు.. తప్పించుకున్న గాలి జనార్దన్ రెడ్డి**

**బంగళూరు** ;కర్ణాటక మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. గురువారం రాత్రి బళ్లారిలోని హవంబావి ప్రాంతంలో ఆయన ఇంటి వద్దే కాల్పులు జరిగాయి. బళ్లారి నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి సన్నిహితుడు సతీశ్ రెడ్డినే ఈ కాల్పులకు పాల్పడ్డారు. అయితే ఈ కాల్పుల నుంచి గాలి జనార్దన్ రెడ్డి తప్పించుకున్నారు.మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటు సందర్భంగా ఫ్లెక్సీపై చెలరేగిన వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలోనే గన్‌మెన్ తుపాకి లాక్కున్న సతీశ్ రెడ్డి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ప్రతిఘటించిన జనార్దన్ రెడ్డి అనుచరులు కూడా ఎదురుకాల్పులు జరపడంతో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మృతిచెందగా.. సతీశ్ రెడ్డికి బుల్లెట్ గాయమైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో బళ్లారిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## ఏపి డిప్యూటీ సిఎం కొండగట్టు పర్యటన కొరకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల** ఏపి డిప్యూటీ సిఎం కొండగట్టు పర్యటన కొరకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.శనివారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.అనంతరం హెలిప్యాడ్, శిలాఫలకం మరియు గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రేపటి పర్యటన నేపథ్యంలో కొడగట్టు ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు, మరియు పోలీసు బందోబస్త్ ఉంటుందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తులు సంయమనం పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డి.ఆర్.డి.వో రఘువరన్, ఆర్ అండ్ బి ఈ.ఈ శ్రీనివాస్, డీఎస్పీ రఘు చందర్, ఆలయ ఈ.వో, ట్రైని డిప్యుటీ కలెక్టర్ హరిణి లతో పాటు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తిలో దేశవాళీ తుపాకీ స్వాధీనం

**- ఒకరు అరెస్టు**

**హైదరాబాద్** హైదరాబాద్ సీసీఎస్ స్పెషల్ క్రైమ్ టీమ్, హుస్సైనిఆలం పోలీసులు సంయుక్తంగా ఓ యువకుడ్ని అరెస్ట్ చేసి ఓ కంట్రీ మేడ్ పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమైండ్ కి తరలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు డిసెంబర్ 31న హుస్సైనిఆలం పరిధిలో కంట్రీ మేడ్ పిస్టల్ను కలిగి ఉన్న అమ్జద్ ఖాన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఖిల్వత్కు చెందిన అమ్జద్ ఖాన్, సౌదీ నుంచి తిరిగివచ్చి చార్మినార్లో వ్యాపారం చేస్తున్నాడు. పది నెలల క్రితం మధ్యప్రదేశ్కు చెందిన అవినాష్ అలియాస్ కళ్ళు, అమిత్ అనే వ్యక్తుల ద్వారా 80 వేల రూపాయలకు 0.7 ఎంఎం పిస్టల్ను కొనుగోలు చేసినట్టు విచారణలో వెల్లడైంది. నిందితుడి వద్ద నుంచి దేశీయ పిస్టల్తో పాటు ఒక వన్ప్లస్ మొబైల్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుడిని హుసైని ఆలం పోలీసులకు అప్పగించారు

## మజి జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా బాలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌతాళం** మాజీ జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి చేతులమీదుగా బాలయ్య క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో చెన్న బసప్ప. దివాకర్ రెడ్డి.కోట్రేస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ క్యాలెండర్ ను నందమూరి అభిమానులు బాలయ్య సంఘము అధ్యక్షులు మరియు ముస్లిం మైనారిటీ సంఘం ముఖ్య కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ బాలయ్య నటన అద్భుతమని ఎన్టీ రామారావు వారసుడిగా అతను స్థానాన్ని గెలుచుకున్నారని ఎమ్మెల్యేగా ఉంటూ బసవ తారక క్యాన్సర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు చేస్తున్నారని సినీ చరిత్రలో అద్భుత నటన ప్రదర్శిస్తున్నారని మీరు బాలయ్య అభిమానానికి చాలా కృతజ్ఞుడు అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సం శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ద్వంద్వ రాజకీయ వైఖరి

**- ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బిజెపి మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మీడియా సమావేశం**

**వరంగల్** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వైఖరి పూర్తిస్థాయిలో ద్వంద్వ వైఖరికి ప్రతీకగా మారిందని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు కేసీఆర్ గారు శాసనసభకు రావాలని, ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని పదేపదే కోరుతూనే? మరోవైపు అదే కేసీఆర్‌పై దోపిడీ, అవినీతి, అక్రమాలు అంటూ తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు. అవినీతిపరుడిగా ఆరోపిస్తున్న వ్యక్తి సలహాలు ముఖ్యమంత్రికి ఎందుకు కావాలి అన్న ప్రశ్నకు రేవంత్ రెడ్డి స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ దగ్గర నుంచి రేవంత్ రెడ్డికి కావాల్సిన సలహాలు – దోచుకోవడంలోనా? దాచుకోవడంలోనా? లేక తెలంగాణ ప్రజల హక్కులను పణంగా పెట్టే పాలనా విధానాల్లోనా? అసలు ఈ సలహాలు పరిపాలన కోసం కావాలా... లేక రాజకీయ లావాదేవీలు, లోపాయికార ఒప్పందాల కోసమా అన్న అనుమానం ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారం ఒక రాజకీయ నాటకమేనని, దాని వెనుక కాంగ్రెస్?బీఆర్ఎస్ మధ్య లోపాయికార ఒప్పందం, అవగాహన దాగి ఉందన్న విషయం ఇప్పుడు ఒక్కొక్కటిగా ప్రజలకు అర్థమవుతోందని ప్రభాకర్ అన్నారు. పరిపాలన పేరుతో రాజకీయ లావాదేవీలు, రహస్య ఒప్పందాలే ప్రధాన అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని విమర్శించారు.అవినీతి కేసులపై ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం – కాంగ్రెస్–బీఆర్ఎస్ కుమ్మక్కుకు నిదర్శనంతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి కేసులపై ప్రభుత్వ వైఖరి స్పష్టంగా అనుమానాలకు తావిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణను నీరుగార్చడం, ఫోన్ ట్యాపింగ్ కేసును కావాలని సాగదీయడం, ఫార్ములా ఈ–రేస్ అక్రమాలపై కాగ్, పీఏసీ నివేదికలు ఉన్నా ఒక్క చర్య కూడా తీసుకోకపోవడం.. ఇవన్నీ కాంగ్రెస్–బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న అంతర్గత ఒప్పందానికి స్పష్టమైన నిదర్శనాలని నిలదీశారు. భూముల అమ్మకాల విషయంలోనూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విధానంతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా అమ్ముకుంటున్నాయి. ఈ రెండు పార్టీల వ్యవహారం 'నాకు నువ్వు–నీకు నేను' అన్నట్టుగా పిల్లలాటలా సాగుతోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ–రేస్ కేసుల్లో విచారణ తుది దశకు చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క అరెస్టు కూడా జరగకపోవడం వెనుక అసలు కారణం ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ఖజానాను దోచుకున్న వారిని చట్టపరంగా శిక్షించలేకపోయిందో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీ శాసనభ్యులను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం, శాసనసభ–శాసనమండలిలో ఇతర పక్షాలను విలీనం చేసుకోవడం వంటి రాజకీయ అడ్డదారులు ఎంచుకున్న చరిత్ర అందరికీ తెలిసిందే.

ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్‌తో 'నాకు నువ్వు – నీకు నేను' అన్నట్లుగా వ్యవహరిస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. రేవంత్ సర్కారుకు చురకలంటించారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజాసేవ అనే మాటలు పక్కన పెట్టి, అధికారం–దోపిడీనే లక్ష్యంగా చేసుకొని కాలం వెళ్లదీస్తోంది.

### పంచాయతీ ఎన్నికల గొప్పలు - గ్రామాభివృద్ధి మాత్రం శూన్యం

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇద్దరూ 'మావాళ్లే గెలిచారు' అంటూ గొప్పలు చెప్పుకోవడం చూస్తే, ఈ రెండు పార్టీల రాజకీయ నాటకాల తీరును ఎన్.వి.ఎస్.ఎస్. బట్టబయలు చేశారు కానీ వాస్తవం ఏమిటంటే–గ్రామాల అభివృద్ధికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీలేదు, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసినదీ శూన్యమే. గతంలో బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున అధికారం ఇచ్చినా సర్పంచుల ధర్నాలు, ఆత్మహత్యలు, నిరసనలు తప్పలేదు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అదే స్థాయిలో అధికారం అప్పగించినా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదన్నారు. అంటే గ్రామీణ తెలంగాణను అప్పటి బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తీవ్రంగా నిర్లక్ష్యం చేశాయనేది రుజువైందని పేర్కొన్నారు. అధికారమే పరమావధిగా రెండు పార్టీలూ ప్రజల సమస్యలను పక్కన పెట్టి రాజకీయ ఆటలతో కాలం గడుపుతున్నాయన్నది గ్రామీణ తెలంగాణ ప్రజలకు ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతోందన్నారు.

### కేంద్ర నిధులే పంచాయతీలకు ప్రాణాధారం - రాష్ట్రం నుంచి దమ్మిడీ లేదు

గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంనుంచి కనీస నిధులే లేకపోవడం దారుణమైన వాస్తవం. ఈరోజు పంచాయతీలు నిలబడగలుగుతున్నాయంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే నిధుల వల్లేనని ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ తేల్చిచెప్పారు. కేంద్రం నుంచి నేరుగా వచ్చే నిధులే పంచాయతీలకు ప్రాణాధారంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా విస్మరించడంతో ఒకవైపు గ్రామాల్లో మౌలిక వసతులు క్షీణిస్తుంటే, మరోవైపు భారీ ప్రాజెక్టుల పేరుతో దోపిడీ రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆయన మండిపడ్డారు.

### కాళేశ్వరం తర్వాత పాలమూరు - అదే కథ, అదే దోపిడీ

గతంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో స్థల మార్పిడి, అంచనాల పెంపు, వేల కోట్ల కమీషన్ల ఆరోపణలు ఎలా వచ్చాయో? ఇప్పుడు పాలమూరు ఎత్తిపోతల పథకంలో కూడా అదే కథ, అదే దోపిడీ కనిపిస్తోందని ప్రభాకర్ మండిపడ్డారు. పార్టీ మారినా, ప్రభుత్వం మారినా విధానం మాత్రం మారలేదు. ఈ మొత్తం రాజకీయ నాటకానికి కనిపించని దారాలు లాగుతున్నది రాహుల్ గాంధీయే. కాంగ్రెస్–బీఆర్ఎస్ పార్టీలను అనుసంధానం చేస్తున్నది రాహుల్ గాంధీయే. కాంగ్రెస్–బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న అంతర్గత బంధం, అనుబంధం రోజురోజుకీ బహిర్గతమవుతోందని నిగ్గుతేల్చారు.

### ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతే మంత్రుల ఆస్తులు పెరుగుతున్నాయి

మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు క్రమంగా కరిగిపోతుంటే అధికారంలో ఉన్న మంత్రుల వ్యక్తిగత ఆస్తులు మాత్రం రోజురోజుకీ విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వ భూములు అమ్మడం, ప్రజా ఆస్తులను తాకట్టు పెట్టడం, అదే సమయంలో వ్యక్తిగత సంపదను పెంచుకోవడం... ఇదే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ అసలు విధానమని ఎన్.వి.ఎస్.ఎస్. నిప్పులు చెరిగారు.

### కాంగ్రెస్ అంటేనే కమీషన్లు, కరప్షన్, కాంట్రాక్టులు

పాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టి, ఆస్తుల దోపిడీనే అజెండాగా ముందుకు వెళ్లడం కాంగ్రెస్ రాజకీయాలకు కొత్తేమీ కాదని.... కాంగ్రెస్ అంటేనే కమీషన్లు, కరప్షన్, కాంట్రాక్టుల రాజకీయాలు అన్న చేదు నిజం ఈరోజు దేశవ్యాప్తంగా బహిర్గతమవుతోంది. అందుకే క్రమేణా ఒక్కో రాష్ట్రంలో ప్రజల తీర్పుతో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతోంది. తెలంగాణ కూడా దీనికి మినహాయింపు కాదన్నది కాంగ్రెస్ పాలన మొదలైన కొద్ది కాలంలోనే స్పష్టమైందని ప్రభాకర్ తెలిపారు.తెలంగాణలో సాగుతున్న కాంగ్రెస్–బీఆర్ఎస్ కపటనాటకాన్ని, ప్రజల దృష్టిని మళ్లించే డైవర్షన్ రాజకీయాలను భారతీయ జనతా పార్టీ పూర్తిగా ప్రజాక్షేత్రంలో బట్టబయలు చేస్తుంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, అవినీతి పాలనను నిలదీస్తుంది. తెలంగాణ ప్రజలు గట్టిగా ఆలోచించి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరల్లోనే ఉందని డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ హెచ్చరించారు.

## బ్యాడ్మింటన్ పోటీలలో
## కోరుట్ల రామకృష్ణ విద్యార్థి ఎంపిక



**కోరుట్ల :** కేఎల్ యూనివర్సిటీ, విజయవాడ నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025–26 లో భాగంగా జనవరి 3 , 2026 నుండి గుంటూరులో నిర్వహించబడే బ్యాడ్మింటన్ (మెన్) పోటీలలో పాల్గొనడానికి కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ టీంలో ఆడడానికి కోరుట్ల రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బి.బి.ఏ మొదటి సంవత్సరం చదువుతున్న మహమ్మద్ అబ్దుల్ ముస్తాకిం ఎంపికయ్యాడు.ఈ సంధర్భంగా ముస్తాకింను కళాశాల ,కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపల్ ప్రవీణ్ తోపాటు అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

## పెన్షనర్లకు సత్వరసేవలు అందిస్తాం

**- జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్ .సోఫియా.**



**జగిత్యాల** పెన్షనర్లకు ట్రెజరీ శాఖ తరపున సత్వర సేవలు అందిస్తామని జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్.సోఫియా అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ట్రెజరీ అధికారి ఛాంబర్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన పెన్షనర్ల 2026 టేబుల్ క్యాలెండర్లు,గోడ క్యాలెండర్లు జిల్లా ట్రెజరీ అధికారి సి.హెచ్.సోఫియా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారిణి మాట్లాడుతూ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న సంఘం ప్రతినిధులను అభినందించారు.టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులకు,పెన్షనర్లకు సకాలంలో వేతనాల,పెన్షన్ల బిల్లులు ,మెడికల్ రియంబర్స్ మెంట్,తదితర ప్రయోజనం బిల్లులు సత్వరం మంజూరులో ప్రధాన పాత్ర వహిస్తున్న జిల్లా ఏ.టి.ఓ.మదుకుమార్,ఎస్.టి.ఓ.లు గణేష్,లావణ్య,అసిస్టెంట్ రవి కుమార్ ల సేవలను కొనియాడారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ ఆయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని,మెరుగైన ఫిట్మెంట్ తో పీఆర్సీ మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏ.టి.ఓ.మధు కుమార్,ఎస్.టి.ఓ.లు గణేశ్,లావణ్య,అసిస్టెంట్ రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, రిటైర్డ్ జిల్లా అటవీశాఖ అధికారి పూసాల అశోక్ రావు,ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావ్,ఎం.డి.యాకూబ్, నాయిని సంజీవ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బటి కరుణ,కె.సత్యనారాయణ,కట్ట గంగాధర్,ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మల్యాల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఒక వరం

**ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప**



**కౌతాళం** మండలం లో అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన బాధితులకు సంబంధించిన మెడికల్ ఖర్చులకు సంబంధించి దాదాపు 4 లక్ష 52 వేల ,769 రూపాయలు సి.యం రిలీఫ్ ఫండ్ ను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప కౌతాళం ఎడవల్లి కిరణ్ కుమార్ :–3.37.069 రూ, పొదలకుంట పూజారి మాంతమ్మ :–80.000 రూ,చూడి కమ్మరి మౌనేష్:–35.700 చెక్కులు ను అందజేశారు.వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని బాధితులకు ఇంటి అత్యవసర సేవలకు ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కు కృతజ్ఞతలు తెలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, రవి, కొట్రేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కురుగౌడ. రహిమాన్ ఎరిగేరి మాజీ సర్పంచ్ శేఖర్,కామవరం సర్పంచ్ రంగస్వామి, బాపూరం వెంకటరెడ్డి,చూడి ఈరన్న, సిద్దు, మంజునాథ్, రాజాబాబు, సోమన్న, భీమయ్య, కోడిగుడ్ల రామాంజి, పూగ్గి నాగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే.

**వనపర్తి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటికీ తాను పూర్తిస్థాయిలో సహకరిస్తారని ముఖ్యమంత్రి తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల ముఖంలో చిరునవ్వులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు** బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ముఖంలో చిరునవ్వులు పూయిం చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకైక లక్ష్యమని ఆదిశగా అడుగులువేయించేందుకుతామంతా కృషి చేస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు శుక్రవారం బద్వేల్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పినట్లుగా అమలుపరుస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథ కాలు అందిచడమే చంద్రబాబు లక్ష్య మన్నారు.ఇప్పటికే బద్వేలు,పోరుమామిళ్ల పట్టణాల్లో అభివృద్ధి వేగం గా జరుగుతోందన్నారు.రోడ్లవిస్తరణవీధిలైట్లు,త్రాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అమోఘమన్నారు.ఇంకా అభివృద్ధిచేస్తామన్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యే కప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,లోకేష్ నాయుడు బద్వేలు నియోజకవర్గ అభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు.ప్రతి కుటుంబం లో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఏడాదిపాటుఎలాంట ఆపదలుచోటుచేసుకోకుండా ఉండాలని కోరారు. విలేకరుల సమావేశంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఖోఖో విభాగానికి అధ్యక్షునిగా మెహబూబ్ బాషా నియామకం

**పస్పిల్ మున్నా** ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ లోని ఖోఖో విభాగానికి అధ్యక్షునిగా ఆత్మకూర్ పట్టణానికి చెందిన షేక్.మెహబూబ్ ను నియమించినట్లు ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరనీ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలోని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్.షబానా గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూర్ పట్టణంలో నీ యన్టీఆర్ ఐఎఐ స్టేడియం లో ఖోఖో శిక్షణ లో విద్యార్థులను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పాల్గొనేలా బాలబాలికలను శిక్షణ ఇస్తున్న మెహబూబ్ ను అభినందించారు. ఖోఖో సీనియర్ నేషనల్ క్రీడలో పాల్గొని ప్రస్తుతం ఔమీ విభాగంలో కోచింగ్ పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్టేడియం శిక్షకులు ఉపేంద్ర,రాజేష్ వీరితో పాటు నాగరాజు,విజయ్,హాజీ షరీఫ్, పాన్ మహమ్మద్ పాల్గొన్నారు

## రతన్ టాటా ఫౌండేషన్ పేదలకు దుప్పట్లు పంపిణీ




**బద్వేలు** బద్వేల్ పట్టణంలోని ఫాతిమా మసీదు శుక్రవారం కాంప్లెక్స్ నందు నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ అమెరికాలో వున్న అల్లుడు రవీంద్ర ప్రసాద్,కుమార్తె అరుణ,మనుమరాలు సంహిత వారి ఆర్థిక సహకారం తో చలికాలంలో నిరుపేదలు ఎక్కడున్నా గుర్తించి వారి అవసరార్థమై దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని,ప్రతి ఒక్కరూ సమాజంలోని పేదలకు రతన్ టాటాను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవ చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఎ సత్తార్ ఆడిటర్ అల్లబకాష్ మదీన స్వీట్ షాప్ నాగూర్ భాష,ప్రభాస్ కరిముల్లా తదితరులు పాల్గొని ఫౌండేషన్ వారిని అభినందించారు.

## శ్రీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు విరాళం



**తిరుమల :** టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది. హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10,00,000 శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10,00,000లు శ్రీ బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీం కు డీడీలను అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డిడిలను టిటిడి చైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల చైర్మన్ బీ ఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## రామస్వామి క్యాంప్ గ్రామంలో ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డ్ కార్యక్రమం విజయవంతం



**నిజామాబాద్** ;రామస్వామి క్యాంప్ గ్రామంలో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డ్ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ బృందం గ్రామస్తులకు ఫ్యామిలీ హెల్త్ కార్డుల ప్రయోజనాలపై అవగాహన కల్పించి, మొత్తం 110 ఫ్యామిలీ హెల్త్ కార్డులను నమోదు చేశారు.ఈ కార్యక్రమం సుమన్, ప్రమోద్, సిడ్డు మరియు ప్రభు చరణ్ పర్యవేక్షణలో సక్రమంగా జరిగింది. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వెల్నెస్ హాస్పిటల్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని వెల్నెస్ హాస్పిటల్స్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పసుల పుష్ప మరియు ఉప సర్పంచ్ సైలూ తదితేరులు పాల్గొన్నారు.

## విద్యా- ప్రజా సేవల సమన్వయం

## - డా.మంజుల సాధించిన అరుదైన గౌరవం

- ప్రొఫెసర్ నుంచి సర్పంచ్ వరకు.. అంతర్జాతీయ పరిశోధనకు ఎంపిక
- కొదురుపాక సర్పంచ్ మంజులకు మలేషియాలో పోస్ట్ డాక్టరేట్ అవకాశం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోనికొదురుపాక గ్రామ సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల మరో ప్రతిష్ఠాత్మక విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. మలేషియాలోని ప్రఖ్యాత లింకన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టరేట్ రీసెర్చ్ అసోసియేట్ గా ఎంపిక కావడం ద్వారా ఆమె విద్యా ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది.ప్రస్తుతం డా. మంజుల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో ప్రజాసేవ పట్ల ఆసక్తితో గత డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొదురుపాక గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. 2020లో హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ లో పీహెచ్‌డీ పూర్తి చేసి పరిశోధనా రంగంలో తన ప్రతిభను చాటుకున్నారు.అంతర్జాతీయ స్థాయిలో లభించిన ఈ అవకాశంపై కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేయగా, గ్రామ ప్రజలు గర్వంగా భావించారు. ఈ సందర్భంగా కత్తెరపాక సుధాకర్‌తో పాటు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# బూరుగుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యం

- గ్రామ సర్పంచ్ : పెంచాల సౌమ్య మహేష్
- హామీల అమలులో సర్పంచ్ సౌమ్య మహేష్ చొరవ అభినందనీయం
- బూరుగుపల్లి గ్రామస్తులు





బోయినిపల్లి ( ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య-మహేష్ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గ్రామాభివృద్ధి లక్ష్యంగా కంకణబద్ధులై శరవేగంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా శుక్రవారం గ్రామంలోని అంతర్గత రహదారులకు అడ్డంగా, ప్రజలకు ఇబ్బందికరంగా మారిన అనవసర చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించే పనులను పూర్తిచేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "రోజువారీగా ఎదురయ్యే చిన్న సమస్యలను సైతం వెంటనే గుర్తించి పరిష్కరిస్తున్న సర్పంచ్ చొరవ అభినందనీయం. చెట్ల కొమ్మల తొలగింపుతో రహదారులపై ప్రమాదాలు తగ్గుతాయి. గ్రామాభివృద్ధి పనులు ఇదే వేగంతో కొనసాగాలని కోరుకుంటున్నాం" అని హర్షం వ్యక్తం చేశారు. అదే సందర్భంగా సర్పంచ్ పెంచాల సౌమ్యామహేష్ మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడమే మా లక్ష్యం. గ్రామంలో భద్రత, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే సమస్యలను తొలగిస్తూ, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడతాం. గ్రామ ప్రజల సహకారంతో బూరుగుపల్లిని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.

# జి వో 252 సవరించాలి

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతి పత్రం



పటాన్‌చేరు(ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో తక్షణ పరిష్కారం అవసరం అని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గతంలో ఉన్న జీఓ నంబర్ 239 ప్రకారం 23 వేల అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన నేపథ్యంలో, తాజాగా జారీ చేసిన జీవో నెంబర్ 252 కారణంగా 13 వేల కార్డులు తగ్గుతున్నందున జర్నలిస్టుల మధ్య విభజన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా, ఉమ్మడి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డెస్క్ జర్నలిస్టులు, బ్యూరో జర్నలిస్టులు వేరుగా రెండు కార్డుల విధానం ప్రవేశపెట్టడం జర్నలిస్టుల హక్కులను పరిమితం చేస్తుందని ఆయన తెలిపారు. టీ యు డబ్ల్యు జే హెచ్ 143 జిల్లా నాయకులు ఈ సమస్యపై శాసనసభలో చర్చించవలసిందిగా, జీఓ సవరణకు మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, జీవో 252 సవరిస్తూ జర్నలిస్టులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీను, కిశోర్, మన్నె కుమార్, అజయ్,మదన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ స్ఫూర్తితో సర్కారు బడి విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

- కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకల సందర్భంగా.... సైకిళ్ళు పంపిణీ
- బీజేపీ మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాం
- భాజపా ఆధ్వర్యంలో మాన్వాడ జడ్పీ హై స్కూల్లో సైకిళ్ళు పంపిణీ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ క్రమంలో భాగంగా బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురాం అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి సైకిల్ అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా బోయినిపల్లి భాజపా అధ్యక్షులు పర్శరాం స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, సర్కారు బడుల్లో చదివే పిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నదే తమ కర్తవ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాన్వాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దేవిక, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రం, ఉప సర్పంచ్ జనగం జితేందర్, జనగం రమ, జనగం లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, ఇల్లందుల పరుశురాం, జనగం పరుశు రాం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తదితర భాజపా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్



పటాన్‌చేరు(ప్రశ్న న్యూస్) నూతన సంవత్సర శుభ సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్) మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రగతి భవన్ లో జరిగిన ఈ భేటీలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలమురళీకృష్ణ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అలాగే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తామని సీఎంకు వివరించారు.

## అంగరంగ వైభవంగా కొప్పెర సంతోష్ కుమార్ తనయుల జన్మదిన వేడుకలు

- అతిథుల సమక్షంలో కొప్పెర అశ్వాల్‌ా ధృవన్ పుట్టినరోజు వేడుకలు



వేములువాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పూర్వ అధ్యక్షులు కొప్పెర సంతోష్ కుమార్ తనయులు కొప్పెర అశ్వాల్, కొప్పెర ధృవన్ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు,బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషుల సమక్షంలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుతూ జన్మదిన సంబరాలను ఆనందంగా జరిపారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు చిన్నారులను ఆశీర్వదించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కొప్పెర సంతోష్ కుమార్ మాట్లాడుతూ, "పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా,మంచి సంస్కారాలతో ఎదగాలని, వారి ప్రతి అడుగులో కుటుంబానికి అండగా నిలిచేలా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉండాలని, ఈ వేడుకకు వచ్చి పిల్లలను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు. అలాగే విద్యతో పాటు మానవీయ విలువలు పిల్లల జీవితంలో కీలకమని పేర్కొన్నారు.

## సీట్‌బెల్ట్‌తోనే సురక్షిత ప్రయాణం

- జిల్లా రవాణా శాఖ అధికారి : లక్ష్మణ్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి వాహనదారుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం వేములవాడ నంది కమాన్ వద్ద జిల్లా రవాణా శాఖ సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించడమే ప్రాణ రక్షణకు మార్గమని తెలిపారు. కార్లు నడిపే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదని, మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే వేగ నియంత్రణ పాటిస్తూ, రివర్స్‌లో వాహనం తీసుకెళ్లే సమయంలో వాహనం కింద, వెనుక భాగాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.సీట్‌బెల్ట్ ధరించి వాహనాలు నడిపిన వారికి ప్రోత్సాహకంగా స్వీట్లు అందజేయగా, నిబంధనలు పాటించని వారికి సీట్‌బెల్ట్ ప్రాధాన్యతను వివరించారు. వాహనాలకు భద్రతా స్టిక్కర్లు అతికించి, రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, సహాయక తనిఖీ అధికారి రజిని, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖలో ల్యాబ్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకం

ఐ.పి.యం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల



నారాయణగూడ (ప్రశ్న న్యూస్)వైద్య ఉద్యోగులు భాధ్యతయుతంగా పనిచేసిన నాడే పేద రోగులకు సరైన వైద్య సేవలు అందుతాయని ఐ.పి.యం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల అన్నారు. నూతన సంవత్సరం 2026 సందర్భంగా శుక్రవారం నాడు నారాయణగూడ లోని ఐ.పి.యం వైరాలజీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ అజీమ్ నేతృత్వంలో వైరాలజీ విభాగంలో పనిచేస్తున్న సైంటిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, డైరెక్టర్ డాక్టర్ సి. శివలీలను కలిసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివలీల మాట్లాడుతూ వైద్యశాఖలో సైంటిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర ఎంతో కీలకమైనదని, రోగులకు అందే వైద్య సేవలు పూర్తిగా రోగ నిర్ధారణ పైనే ఆధారపడి ఉంటుందని, రోగ నిర్ధారణ చేసే ల్యాబులో పని సైంటిస్టులు, టెక్నీషియన్లు జాగరూకతతో పని చేయాలని సూచించారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సన్నాహక సమావేశం



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) 2025 ..26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి రెండవ తేదీ నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ని గురుకుల కళాశాలలలో ఈ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా కళాశాలలకు విడతల వారీగా ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఫిబ్రవరి 21వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు సమయానికి హాజరయ్యే విధంగా ఉదయం ఎనిమిదిన్నర వరకే సెంటర్లకు చేరే విధంగా బస్సులను నడపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యుత్ అధికారులు కూడా పరీక్షలు జరిగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి కోరారు. ఈ సమావేశంలో సీనియర్ ప్రిన్సిపాల్ కాలిక్ పాషా, శ్రీనాథ్, రాజీయుద్దీన్ అస్లాం, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

## ఆందోళనకరంగా జర్నలిస్టుల హత్యలు

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టుల హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. 2025లో ప్రపంచవ్యాప్తంగా 128 మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌జె) ఈ విషయాన్ని వెల్లడించింది. వీరిలో సగం మందికి పైగా జర్నలిస్టులు మధ్యప్రాచ్యంలోనే మరణించటం గమనార్హం. ఈ సంఖ్య 2024తో పోలిస్తే పెరిగిందని ఐఎఫ్‌జె వివరించింది. "ఇది కేవలం గణాంకాలు కావు.. మా సహచరుల కోసం ఇది ప్రపంచస్థాయి రెడ్ అలర్ట్" అని ఐఎఫ్‌జె ప్రధాన కార్యదర్శి ఆంథోనీ బెల్లాంజర్ అన్నారు. ప్రత్యేకంగా పాలస్తీనా ప్రాంతాల్లో పరిస్థితిపై ఐఎఫ్‌జె తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయిల్ ? హమాస్ మధ్య గాజాలో కొనసాగుతున్న యుద్ధంలో 2025లో 56 మంది జర్నలిస్టులు మరణించారని ఐఎఫ్‌జె పేర్కొన్నది. ఇంత చిన్న ప్రాంతంలో, ఇంత తక్కువ సమయంలో ఇన్ని మరణాలు తాము ఎన్నడూ చూడలేదని బెల్లాంజర్ చెప్పారు. భారత్‌తో పాటు యెమెన్, ఉక్రెయిన్, సూడాన్, పెరూ సహా ఇతర దేశాల్లో కూడా జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. ఈ దాడులకు బాధ్యులైన వారికి శిక్షలు పడటం లేదని, ఇటువంటి చర్యలను ఖండిస్తున్నామని బెల్లాంజర్ పేర్కొన్నారు. న్యాయం జరగకపోతే.. జర్నలిస్టులను హత్య చేసే వారికి అది ప్రోత్సాహం ఇస్తుందని ఆయన హెచ్చరించారు.



## తినిపించడంలోనే
# ఆయనకు ఆనందం

ఈ మధ్యకాలంలో అటు ప్రత్యక్షంగానూ, ఇటు పరోక్షంగానూ చర్చల్లో నిలిచింది అందాలభామ నిధి అగర్వాల్. ఈ హడావిడిలోనే ఆమె కథానాయికగా నటించిన 'ది రాజాసాబ్' సినిమా కూడా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న నిధి అగర్వాల్%ౌ% హీరో ప్రభాస్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'మితాహారం ఎవరికైనా అగ్ని పరీక్షే. ముఖ్యంగా మేమైతే ఇష్టమైన ఫుడ్‌ని ధైర్యంగా తినలేం. తిండిని తగ్గించుకుంటేనే ఇక్కడ ఎక్కువకాలం ఉండగలుగుతాం. కానీ 'ది రాజాసాబ్' సెట్‌లో మాత్రం నేను కంట్రోల్‌లో ఉండలేకపోయా. నేనేకాదు.. నా తోటి హీరోయిన్లు ఇద్దరూ కూడా. దానికి కారణం ప్రభాస్. ఆయన ఎదుటివారి డైట్ చెడగొట్టడంలో ముందుంటారు(నవ్వుతూ). కానీ ఆయన మాత్రం సెట్‌లో ఫ్రూట్స్ మాత్రమే తింటారు. ప్రతిరోజు ప్రభాస్ ఇంటి నుంచి ఓ క్యారియర్ వస్తుంది. అందులో సుమారు పది రకాల ఐటమ్స్ ఉంటాయి. వాటి స్మెల్ చూశాక తినకుండా ఉండలేం. భోజనప్రియులు రెండు రకాలుంటారు. వారిలో తింటానికి ఇష్టపడేవారు కొందరైతే.. తినిపించడానికి ఇష్టపడేవారు కొందరు. ప్రభాస్ రెండో టైప్. ఆయన తినిపించి ఆనందపడుతుంటారు.' అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

# 'హే భగవాన్!'.. సుహాస్ సినిమా పూర్తి..



సుహాస్ యూనిక్ స్క్రిప్ట్‌లతో అలరిస్తున్నారు. ప్రస్తుతం నూతన దర్శకుడు గోపి అచ్చర దర్శకత్వంలో 'హే భగవాన్!' సినిమా చేస్తున్నారు. ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌ను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. ఇది ఈ ప్రొడక్షన్ హౌజ్‌లో వస్తున్న రెండో సినిమా కాగా రైటర్ పద్మభూషణ్ ఫేం షణ్ముక ప్రశాంత్ ఈ కథను రాశారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌లో సస్పెన్స్, కామెడీ అదిరిపోయింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుందని తెలుపుతూ చిత్ర బృందం నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక వీడియో అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో శివాని నగరం హీరోయిన్‌గా నటిస్తుండగా.. డా. నరేష్ వికె, సుదర్శన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. డీవోపీ మహి రెడ్డి పండుగల, సంగీతం వివేక్ సాగర్, ఎడిటర్ విప్లవ్ నిషాదం, ఆర్ట్ డైరెక్టర్ ఎ రామ్ కుమార్ తమ తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# సాహసమే ఊపిరిగా..



'కేజీఎఫ్' ఫ్రాంఛైజీ చిత్రాల తర్వాత కన్నడ అగ్ర నటుడు యశ్ నటిస్తున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'టాక్సిక్'. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఉపశీర్షిక. దర్శకురాలు గీతూమోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటిస్తారని వార్తలొచ్చాయి. ఇప్పటికే కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ ఫస్ట్‌లుక్స్‌ని విడుదల చేయగా..వాటికి మంచి స్పందన లభించింది. తాజాగా ఈ సినిమాలో లేడీ సూపర్‌స్టార్ నయనతార కూడా భాగమవుతున్నది. బుధవారం ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనుంది. మోడ్రన్ డ్రెస్‌లో చేతిలో గన్ పట్టుకొని కాసినో ద్వారం వద్ద ఉన్న నయనతార లుక్ ఆకట్టుకునేలా ఉంది. ధైర్యం, సాహసం ఊపిరిగా గంగ పాత్ర శక్తివంతంగా సాగుతుందని, కథాగమనంలో కీలకంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

# మన డాక్టర్ బాబే..




స్కంద ఫిల్మ్స్ బ్యానర్‌పై శరణ్య, సుదీక్ష సమర్పణలో కృతాక్షి నిర్మిస్తున్న చిత్రం 'మన డాక్టర్ బాబే'. శ్రీ స్కంద హీరోగా నటిస్తున్న ఈ మూవీని చలపతి కుమార్ పువ్వల తెరకెక్కిస్తున్నారు.మోహన సిద్ధి, శృతి శంకర్ హీరోయిన్లు. కాగా న్యూ ఇయర్ స్పెషల్‌గా, హీరో పుట్టిన రోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌తో పాటుగా, గ్లింప్స్‌ని కూడా రిలీజ్ చేశారు. గ్లింప్స్ చూస్తుంటే మాత్రం విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా ఉండబోతోందని అర్థం అవుతోంది. చుట్టూ పచ్చదనం, ఆ ఊరి వాతావరణం, క్లినిక్..అక్కడ పని చేసే డాక్టర్.. అని ఈ గ్లింప్స్‌లో చూపించారు. ఇక సినిమాలో కావాల్సినంత వినోదం ఉంటుందని ఈ గ్లింప్స్‌తోనే చెప్పేశారు. 'మన డాక్టర్ బాబే' అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఉండబోతుండగా.. మనోజ్ కుమార్ బుసం సంగీతాన్ని అందిస్తున్నారు. కెమెరామెన్‌గా కిషోర్ బోయిడాపు, ఎడిటర్‌గా సెల్వ కుమార్ పని చేస్తున్నారు. రాంబాబు గోసాల, గిరిధర్ రాగోలు, విష్ణు యర్రావుల తదితరులు ఈ చిత్రంలోని పాటలకి సాహిత్యాన్ని అందించారు. ప్రస్తుతం మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే చిత్రీకరణను పూర్తి చేసుకుని ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు మేకర్స్.

## ఓటీటీలోకి వచ్చేసిన
# యంగ్ హీరో సినిమా



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రోషన్ కనకాల హీరోగా, సాక్షి హీరోయిన్‌గా నటించిన లేటెస్ట్ లవ్ థ్రిల్లర్ చిత్రం 'మోగ్లీ'. సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో పబ్లిక్ స్టార్ బండి సరోజ్ కుమార్ యాంటీ హీరోగా నటించాడు. ఈ చిత్రంలో వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించగా.. కాల భైరవ సంగీతం అందించారు. ఇక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. అయితే రీసెంట్‌గా థియేటర్లలో రిలీజ్ అయిన ఈ మూవీ మంచి వసూళు సాధించింది. అయితే తాజాగా ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల్ని ప్రముఖ తెలుగు ఓటిటి ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ (ఖ఼ం చితిని) సొంతం చేసుకుంది. కొత్త ఏడాది కానుకగా జనవరి నెలలో ఈ సినిమాను స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో 2026లో ఓటిటీలో విడుదలైన తొలి తెలుగు సినిమాగా 'మోగ్లీ' నిలిచింది. లవ్, సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఇష్టపడే ప్రేక్షకులు ఈ సినిమాను ఈటీవీ విన్‌లో వీక్షించవచ్చు. కాగా కొత్త ఏడాది ప్రారంభంలోనే ఓ ఇంట్రెస్టింగ్ తెలుగు సినిమా ఓటిటిలోకి రావడంతో మూవీ లవర్స్‌లో మంచి ఆసక్తి నెలకొంది.

## స్పిరిట్ లుక్ కాపీ కొట్టిన
# టాలీవుడ్ హీరో?



ప్రభాస్ ప్రస్తుతం నటిస్తున్న సినిమా స్పిరిట్. సందీప్ రెడ్డి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ మూవీలో ప్రభాస్ హీరోగా చేస్తున్న నేపథ్యంలో హీరోయిన్ గా తృప్తి డిమ్రి మెరవనున్నారు.ప్రభాస్ ఈ సినిమాలో పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాగా, కొత్త సంవత్సరం కానుకగా అర్ధరాత్రి ఓ పోస్టర్ కూడా వదిలింది చిత్ర బృందం. ఇందులో ప్రభాస్ తీవ్రమైన గాయాలతో ఉన్నాడు. ఒళ్లంతా కాలిపోయి, నాలుగు ఐదు బ్యాండేజీలు పెట్టుకొని మెరిశాడు. అదే సమయంలో హీరోయిన్ తృప్తి డిమ్రి సిగరెట్ వెలిగిస్తూ మెరిసింది. ఈ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇలాంటి నేపథ్యంలోనే స్పిరిట్ పోస్టర్ తరహాలోనే జూనియర్ ఎన్టీఆర్ ఫోటోలు ఎడిట్ చేసి పెట్టారు. హీరోయిన్ గా తృప్తి స్థానంలో రుక్మిణి వసంత్ ను పెట్టారు. ఇద్దరు కలిసి ఉన్న ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ పోస్టర్ చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ప్రభాస్ కంటే జూనియర్ ఎన్టీఆర్ కు ఈ ఫోజ్ బాగా సెట్ అయిందని కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి సినిమా కూడా జూనియర్ ఎన్టీఆర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఫ్యాన్స్.

# తెలుగులో యాక్షన్ థ్రిల్లర్ 'ది టాస్క్'




డ్రామా, యాక్షన్ థ్రిల్లర్ ఇతివృత్తంతో కన్నడంలో రూపొందిన 'ది టాస్క్' చిత్రం అక్కడ ఘన విజయం సాధించింది. ఇప్పుడు అదే పేరుతో ఈ చిత్రం తెలుగులో రానుంది. జయసూర్య ఆర్.ఆజాద్, సాగర్ రామ్, శ్రీలక్ష్మి, రఘు శివమొగ్గ ప్రధాన పాత్రధారులు. రఘు శివమొగ్గ దర్శకత్వం వహించారు, కన్నడంలో ఇటీవలనే విడుదలై...అక్కడ విశేష ప్రేక్షకాదరణను చూరగొన్న ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకులు ముత్యాల సుబ్బయ్య తనయుడు ముత్యాల అనంత కిశోర్ తెలుగులో విడుదల చేయనున్నారు. గతంలో 'తల్లి మనసు' వంటి చక్కటి ఫ్యామిలీ కథా చిత్రం ద్వారా అభిరుచి గల నిర్మాతగా ముత్యాల అనంత కిశోర్ పేరు తెచ్చుకున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో అంతా కొత్త వారు నటించారని, తెలుగు ప్రేక్షకులకు కూడా ఈ చిత్రం ఎంతగానో నచ్చుతుందన్న అభిప్రాయాన్ని ముత్యాల అనంత కిశోర్ వ్యక్తంచేశారు. మిగతా వివరాలను త్వరలో అందజేస్తామని ఆయన తెలిపారు.

## మాళవిక మోహనన్
# సంచలన కామెంట్స్!



మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ త్వరలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గర కానుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం 'ది రాజా సాబ్' ద్వారా ఆమె టాలీవుడ్‌లో అడుగుపెట్టబోతోంది. ఈ చిత్రంలో యోగిబాబు, సంజయ్ దత్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక మోహనన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా గురించి మాట్లాడుతూ.. ఆయన ఎప్పుడూ హడావిడి, ట్రెండ్ లేదా పాపులారిటీని నమ్మరని, నటీమణుల్లో ఉన్న ప్రత్యేకతనే ప్రధానంగా చూస్తారని తెలిపింది. అందుకే కియారా అద్వానీని ఆమె కెరీర్‌లో ఒక కీలక దశలో ఎంపిక చేశారని, అదే తరహాలో త్రిప్తి డిమ్రీకి కూడా పెద్ద అవకాశం ఇచ్చారని పేర్కొంది. ఇక ప్రశాంత్ నీల్ విషయానికి వస్తే.. 'మాస్టర్' సినిమా విడుదలైన కొన్ని నెలల తర్వాత, ప్రభాస్‌తో తెరకెక్కుతున్న 'సలార్' కోసం తనకు స్వయంగా కాల్ వచ్చిందని మాళవిక వెల్లడించింది. ప్రాజెక్ట్ విషయంలో చర్చలు సానుకూలంగానే సాగాయని, అన్నీ బాగానే అనిపించినా కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం ఫైనల్ కాలేదని చెప్పింది.

అప్పట్లో ఆ ఛాన్స్ మిస్ కావడం కొంత నిరాశ కలిగించినా, దానిని విధి నిర్ణయంగా తీసుకున్నానని తెలిపింది. అయితే ఇప్పుడు అదే ప్రభాస్‌తో కలిసి 'ది రాజా సాబ్'లో నటించే అవకాశం దక్కడం తనకు చాలా సంతోషంగా ఉందని మాళవిక చెప్పింది.

ప్రజాప్రశ్న



## మండల స్థాయి అధికారులకు మల్లాపూర్ సర్పంచ్ దంపతుల నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**- గ్రామాభివృద్ధి దిశగా అధికారుల సహకారం కోరిన మల్లాపూర్ సర్పంచ్**






బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఆకుల వనిత – నాగరాజు దంపతులు శుక్రవారం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా





మండల స్థాయి అధికారులను వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కాలే నారాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికారి భీమా జయశీల, సబ్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులతో సమన్వయంతో ముందుకు సాగుతామని సర్పంచ్ దంపతులు పేర్కొన్నారు.

# కన్జర్వేషన్ జోన్ ఎత్తి వేసి

# రైతులకు న్యాయం చేయాలి

**మాజీ గవర్నర్ దత్తాత్రేయ డిమాండ్**





మేడ్చల్( ప్రశ్న న్యూస్) కన్జర్వేషన్ జోన్ల వల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని వెంటనే జోన్ల మార్పిడి చేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని నూతనకల్ గ్రామ రైతుల సమస్యలపై రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న గ్రామాలను మున్సిపాలిటీ లోకి విలీనం చేసి మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలోకి విలీనం చేశారని గుర్తు చేశారు. ఎలాంటి మాస్టర్ ప్లాన్ లేకుండా మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లోకి విలీనం చేయడం అశాస్త్రీయమని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. 2013లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఆధారంగానే మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేయడం వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. 2013లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ లో మార్పులు చేస్తే రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ లేకుండా జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలను విలీనం చేయడం వల్ల కన్జర్వేషన్ జోన్ లో ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని , ముఖ్యంగా రైతుల భూములకు సరైన విలువ రావడంలేదని ఆరోపించారు రింగ్ రోడ్ వల్ల ఎక్కువ నష్టపోయింది రైతులేనని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డు బాధిత రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు బాధిత రైతుల అండతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి మాస్టర్ ప్లాన్ ను మార్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నూతనకల్ గ్రామ రైతుల కోసం పోరాడుతామని తెలిపారు. ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ గౌడవెల్లి రైల్వే బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని, కన్జర్వేషన్ జోన్లో వ్యవసాయ భూములు ఉండడం వల్ల భూములకు సరైన విలువ రావడంలేదని ఆరోపించారు. బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి మాట్లాడుతూ హెచ్ఎండిఏ పరిధిలోని గ్రామాల రైతుల భూముల జోన్లను మార్చాల్సిన అవసరం

ఉందని ఈ అంశంపై రైతుల సంతకాలతో సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ గోనే నిర్మల, బిజెపి నాయకులు మల్లారెడ్డి బిఆర్ఎస్ నేత సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ల బలరాం రెడ్డి అశోక్ యూనిస్ పాషా జీవన్ వెంకటేష్ రైతులు పాల్గొన్నారు

## రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండల పరిధిలోని శుక్రవారం నాడు రెడ్డిపల్లి ప్రైమరీ స్కూల్ నందు నూతన పాల్గవర్గం సభ్యులకు ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుందర్ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో గ్రామ సర్పంచ్ జి పద్మావతి అశోక్ గౌడ్ మరియు పంచాయతీ కార్యదర్శి జి రమేష్ ఉపసర్పంచ్ శ్రీమతి ఇంద్ర మరియు వార్డు సభ్యులు అందరికీ నూతన సంవత్సరం సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం ద్వారా అందర్నీ పూలదండలు మరియు శాలువాలు ద్వారా సన్మానించడం జరిగింది. వారికి గ్రామపంచాయతీ నుండి స్కూల్ నందు ఏ సమస్యలు ఉన్నా కూడా తీరుస్తామని ఎప్పటికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గ్రామ సర్పంచ్ అన్ని సమస్యలను తీరుస్తానని ఈ కార్యక్రమంలో మరియు మహేష్ గౌడ్ మరియు నక్క ప్రభాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఇతరులు పాల్గొనడం జరిగింది కావున స్కూల్ నందు సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని తెలియజేస్తూ పాఠశాల ఉపాధ్యాయుల బృందానికి ప్రతీక కృతజ్ఞతలు తెలిపారు.

## తీవ్ర అనారోగ్యంతో జర్నలిస్టు సంపత్ - ఆపరేషన్‌కు ఆర్థిక సాయం అవసరం

**- ఆపన్నహస్తం కోసం ఎదిరి చూస్తున్న జర్నలిస్టు కుటుంబం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఓ దినపత్రిక జర్నలిస్టు పెంతల సంపత్ గత 20 రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం ఆయన ప్రస్తుతం కరీంనగర్‌లోని ఎస్ ఆర్ ఆర్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు.వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో కడుపులో తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్య ఉన్నట్లు నిర్ధారణ కాగా, తక్షణమే శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఆపరేషన్‌కు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన సంపత్‌కు ఇంత భారీ మొత్తాన్ని సమకూర్చుకునే పరిస్థితి లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ క్రమంలో వారు మానవతా దృక్పథంతో దాతలు,సహృదయులు ముందుకొచ్చి తమకు తోచినంత ఆర్థిక సాయం అందించి సంపత్ ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సాయం చేయదలచిన వారు ఫోన్ పే / గూగుల్ పే ద్వారా 98490 56295 (పెంతల సంపత్) నెంబర్ కు అందించాలని,ఒక జర్నలిస్టు కుటుంబానికి ఆపన్నహస్తం అందించి మానవత్వాన్ని చాటాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## రెడ్డి సామాజిక ఐక్యతకు నిదర్శనంగా సన్మాన సభ

**- కోరెం గ్రామంలో రెడ్డి సామాజిక**

**ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం - శుభాకాంక్షలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కోరెం గ్రామ "రెడ్డి సంక్షేమ సంఘం" ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎర్రగడ్డం స్వామి రెడ్డి,వార్డు సభ్యులు ఎర్రగడ్డం శైలజ – రాజశేఖర్ రెడ్డి,డబ్బు రాధా వెంకట్ రెడ్డి,గడ్డం రేణుకా రాజిరెడ్డి, అలాగే తాజా మాజీ ఎంపీటీసీ డబ్బు మమత – సృజన్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వక్తలు ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు.

## నేషనల్ గ్రీన్ కోర్లో మంథని విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.

**విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు.**




మంథని ( ప్రశ్న న్యూస్) నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో మంథని బాలికల పాఠశాల విద్యార్థినిలు పాల్గొని ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈరోజు బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు సాయి దివ్య మనస్విని8వ తరగతి, అనన్య 8వ తరగతి కీర్తన ప్రియా 9వ తరగతి అక్షయ 9వ తరగతి పాల్గొని, వ్యర్థ పదార్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చి ఎలా ఉపయోగించుకోవచ్చొ ప్రదర్శించి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## బూరుగుపల్లి గ్రామ సమస్యలు త్వరలోనే పరిష్కారం చేస్తా

**- కేంద్ర మంత్రి : బండి సంజయ్ హామీ**

**- బీజేపీ నేత : సూదుల సాయి అక్షిత్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య – మహేష్ దంపతులతో పాటు బీజేపీ నాయకులు సూదుల సాయి అక్షిత్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి గ్రామంలో ఉన్న వివిధ సమస్యలపై కేంద్రమంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం బీజేపీ నాయకులు సూదుల సాయి అక్షిత్ మాట్లాడుతూ, "ప్రతిసారి కేంద్రమంత్రి బండి సంజయ్ నన్ను ఆత్మీయంగా భుజం తట్టి 'నీకు నేను ఉన్నాను' అనే ధైర్యాన్ని ఇస్తున్నారు. ఆయన మద్దతు మాకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది" అని హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మెడికల్ విద్యార్థినికి గాయాలు

**- కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : నిరంజన్ రెడ్డి**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రతిమ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతున్న విద్యార్థిని రాతికంటి మేఘన తన స్కూటీపై తీగలగుట్టపల్లి నుంచి ప్రతిమ వైద్య కళాశాలకు వెళ్తుండగా, చొప్పదండి వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు (టీఎస్ 11 ఈజి 7964) ఆమెను ఢీకొట్టింది. ప్రమాదంలో మేఘనకు గాయాలు కాగా, మొదట ప్రతిమ ఆసుపత్రికి,అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను పొలాస సంపత్ (సీతారాంపూర్, కరీంనగర్)గా గుర్తించారు. గాయపడిన విద్యార్థిని ఖమ్మం జిల్లా సత్తుపల్లి నివాసురాలని, ఈ ఘటనపై కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వేములవాడ మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ ఫోకస్

**- వేములవాడలో బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. స్థానిక పద్మశాలి సంఘంలో బీజేపీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ బాబు మాట్లాడుతూ పార్టీ బలపడిందని, బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా హవేల్ ఘనపూర్ మండలంలోని డైట్ కళాశాల వద్ద నూతన డైట్ కళాశాల భవనానికి హాస్టల్ మెస్ లకు స్థానిక ఎమ్మెల్యే మైనశీపల్లి రోహిత్ రావు ,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నాణ్యమైన ఉపాధ్యాయులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయ వృత్తి వల్ల సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా నూతన భవన నిర్మాణం జరిగి తరగతులు మొదలు కావాలని తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లో మాట్లాడుతూ మెదక్ జిల్లా లో 11 కోట్ల రూపాయల తో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా ను విద్యలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. చదువుకోవడం వల్లనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, చదువుకోవడం వల్ల మానవ వికాసశీ జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డైట్ కళాశాల ఉపాధ్యాయలను తయారు చేసే కార్ఖానా కావాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి నూతన భవనాన్ని అందించే ప్రణాళికలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో. మెదక్ ఆర్డీవో రమాదేవి.డైట్ కళాశాల ే ప్రిన్సిపల్ రాధా కిషన్, హవేలీ ఘన్పూర్ సర్పంచ్. సాయిలు, , సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీలు లేని 'కూల్' సిటీ

## ఫ్యూచర్ సిటీలో కొత్త టెక్నాలజీ

- హైదరాబాద్ శివారులో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 30 నెలల్లో ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఏసీలు లేకుండానే చల్లబరిచే డిస్ట్రిక్ట్ కూలింగ్ విధానం అమలు
- ఫార్చ్యూన్ 500 కంపెనీలకు కేంద్రంగా మారనున్న కొత్త నగరం
- ఇప్పటికే ప్రారంభమైన స్కిల్స్ యూనివర్సిటీ, గురుకుల పాఠశాల పనులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తోంది. ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రపంచం మొత్తం ఫోకస్ చేసేలా నిర్మాణం చేస్తుంది. నేటి ఆధునిక కాలంలో చిన్న కార్యాలయాల నుండి ఇళ్ళ వరకు ఏసీలు వాడుకో అనివార్యమైన వేళ 30 వేల ఎకరాలలో నిర్మించాలి అనుకుంటున్న ఫ్యూచర్ సిటీలో ఏసీలు లేకుండానే, ఏసీ అవసరంలేని విధంగా నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### ఫ్యూచర్ సిటీలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్

ఈ వార్త ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ను అమలు చేస్తారు. తెలంగాణ విజన్ 2047 పత్రంలో ప్రకటించిన ఈ వినూత్న విధానం నగర నిర్మాణంలో కీలకం కానుంది. భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రవేశపెట్టనున్న డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ఒక కేంద్రీకృత శీతలీకరణ విధానంగా చెబుతారు.

### సాంప్రదాయ ఏసీలతో పోలిస్తే 30% విద్యుత్ ఆదా

శుద్ధిచేసిన నీటిని 5డిగ్రీల సెల్సియస్ వరకు చల్లబరిచి ఆ నీటిని ప్రత్యేక పైపుల ద్వారా భవనాలకు పంపుతారు. ప్రతి భవనంలో ఉండే ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు ఈ చల్లని నీటిని ఉపయోగించి గది ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి.

అనంతరం వేడెక్కిన నీటిని తిరిగి శీతలీకరణ కేంద్రానికి పంపి మళ్లీ చల్లబరిచి సరఫరా చేస్తారు. ఈ నిరంతర ఆవర్తనం వల్ల సాంప్రదాయ ఏసీలతో పోలిస్తే 30% విద్యుత్ ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు.

### అభివఅద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ.. నిజంగానే ఫ్యూచర్ సిటీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ, హెల్త్ సిటీ, ఎడ్యుకేషన్ హబ్, లైఫ్ సైన్సెస్ హబ్ వంటి విభాగాలతో అభివఅద్ధి చెందుతున్న ఈ నగరంలో విద్యుత్ ఆదా చేయడం, పర్యావరణపరిరక్షణను చేయడం వంటి ప్రధాన లక్ష్యాలతో ఈ డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలుస్తోంది. నగరాలలో ఏసీలు వాడకం పెరిగిపోయి భరించలేని వేడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో, ఈ సమస్యకు పరిష్కారంగా, డిసిఎస్ ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది.

### డిసిఎస్ తో భారత్ ఫ్యూచర్ సిటీకి కొత్తదనం

గుజరాత్ రాష్ట్రంలోని గిఫ్ట్ సిటీ ఇప్పటికే ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తుండగా, తెలంగాణలోనూ పోచారం లోని ఇన్ఫోసిస్ లో, ఐటీ కారిడార్ లోని ఒక గేటెడ్ కమ్యూనిటీ లో ఈ డి సి ఎస్ వ్యవస్థ ప్రస్తుతం పనిచేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం మరింత ఆధునికమైన డి సి ఎస్ ను భారత్ ఫ్యూచర్ సిటీకి పరిచయం చేయబోతుంది. ఈ విధానం భవిష్యత్తు నగరాలు, మాల్స్, టౌన్షిప్ లలో ఏసీలు లేకుండానే సమర్థవంతంగా చల్లదనాన్ని అందించే మార్గాలకు నాంది పలుకుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి ఉద్దేశ్యం గొప్పదే

# అమలులో అన్ని లోపాలే

- ప్రజావాణి కార్యక్రమం పై అధికారుల నిర్లక్ష్యం - ప్రజల్లో అసంతఅప్తి - ప్రజావాణి రోజున సమస్య పరిష్కారం సాధ్యమేా కానీ ఎందుకు జరగడం లేదు.?
- ప్రజల ఆశలూ అధికారుల నిర్లక్ష్యం మధ్య నలిగిపోతున్న ప్రజావాణి కార్యక్రమం - ప్రజా భవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం కూడా విఫలమేనా.?
- ఫిర్యాదులు తీసుకోవడమే పరిష్కరించడం మరిచిన అధికారులు - ప్రతి వారం తిరిగి ప్రజావాణి లో ఫిర్యాదు చేయడానికె పరిమితమైన అమాయక ప్రజలు
- ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చి ఇచ్చి అలసిపోతున్న బాధితులు పట్టించుకోని అధికారులు, పాలకులు

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జిహెచ్ఎంసిలో, ప్రజా భవన్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశం గొప్పదైనా, అమలులో మాత్రం ఆశించిన ఫలితాలు రావడం లేదన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రజలు తమ సమస్యలను నేరుగా కలెక్టర్, కమిషనర్ల దఅష్టికి తీసుకెళితే పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో పెద్ద సంఖ్యలో హాజరవుతున్నా, చాలా సందర్భాల్లో ఆ నమ్మకం నిరాశగా మారుతోందని బాధితులు వాపోతున్నారు. ప్రతి సోమవారం తెల్లవారుజామునే వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, విద్యుత్, తాగునీరు తదితర అనేక అంశాలపై అర్జీలతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద క్యూలలో నిలబడుతున్నారు. గంటల తరబడి నిరీక్షించిన అనంతరం అర్జీలు సమర్పించినా, చాలా సందర్భాల్లో వాటిని సంబంధిత శాఖ అధికారులకు నివేదిక ఇవ్వాలని పంపించడమే జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అర్జీలు ఫార్వర్డ్ అయిన తర్వాత సంబంధిత అధికారుల వద్ద చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, కొన్నిసార్లు నెలలు, సంవత్సరాలు గడిచినా సమస్యలు పరిష్కారం కావడం లేదని బాధితులు చెబుతున్నారు. కొన్ని అరుదైన సందర్భాల్లో తప్ప ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారమైన దాఖలాలు చాలా తక్కువగానే ఉన్నాయని, ఒకే సమస్యపై పలుమార్లు ప్రజావాణికి వచ్చినా ఫలితం లేకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొంటున్నారు. ప్రజావాణి రోజునే జిల్లా కలెక్టర్లు, కమిషనర్లు కేవలం ఐదు నుంచి పది నిమిషాలు సమయం కేటాయించి సంబంధిత శాఖ అధికారులతో నేరుగా మాట్లాడితే అనేక సమస్యలు తక్షణమే పరిష్కారమయ్యే అవకాశాలు చాలా ఉన్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే అలాంటి ప్రత్యక్ష సమీక్షలు లేకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోందన్న విమర్శలు బలపడుతున్నాయి.

### ఫిర్యాదులపై కాలపరిమితి లేకపోవడమే అధికారుల నిర్లక్ష్యానికి ముఖ్య కారణం..

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అర్జీల పరిష్కారానికి స్పష్టమైన కాలపరిమితులు లేకపోవడం, ఫాలోఅప్ వ్యవస్థ పూర్తి బలహీనంగా ఉండడం, ఫిర్యాదులపై చర్యలు తీసుకోని అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులు బుట్ట దాఖలు గానే అవుతున్నాయి తప్ప ఎక్కడ పరిష్కారం కావడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ప్రభుత్వం బాధ్యత విధించకపోవడమే ప్రజావాణి ప్రభావం తగ్గడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. దీంతో ప్రజావాణి కార్యక్రమం సమస్యల పరిష్కార వేదికగా కాకుండా కేవలం అర్జీల స్వీకరణకు, అధికారుల కాలక్షేపానికి పరిమితమవుతోందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రజావాణిపై ప్రజల నమ్మకం నిలబెట్టాలంటే ప్రతి అర్జీకి నిర్దిష్ట గడువు నిర్ణయించడం, పరిష్కారం కానప్పుడు ఉన్నతస్థాయి సమీక్ష జరపడం, జాప్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ప్రజావాణి ఉద్దేశమే ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.



### ప్రజా భవన్ లో ప్రజావాణి కార్యక్రమం అంతంత మాత్రమే..

ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించడం ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలను అధికారులు పరిష్కరించకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వచ్చి ఇక్కడ ఫిర్యాదులు చేసిన అస్సలు స్పందననే లేకుండా పోయింది. అధికారులు ఫిర్యాదులపై స్పందించాలి అన్న గడవు విధించకపోవడంతో కేవలం ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదులు తీసుకోవడానికి తప్ప పరిష్కరించడానికి పనికిరాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. మరి రేవంత్ సర్కార్ ఎంతో పరిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం పూర్తిగా అబాలుపాసు అయిపోతుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి గాడిలో పెట్టాలని ప్రజావాణిలో ఇచ్చే ఫిర్యాదులపై కాలపరిమితి విధించాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందిని విశ్లేషకులు పేర్కొన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

- తెలంగాణ డీజీపీ ఎదుట లంగిపోయిన కీలక నేత



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్‌కౌంటర్లు, నేతల ఆరోగ్య సమస్యలు, అంతర్గత గ్రూపు సమస్యలు ఇప్పటికే పార్టీని బలహీనపరిచాయి. ఈ సంక్షోభంలో మరో కీలక మావోయిస్టు నేత బర్సే దేవా ఈ రోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పోలీసుల ఎదుట లంగిపోయారు. బర్సే దేవా మావోయిస్టు గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తూ, పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న నేత. ముఖ్యంగా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత హిడ్మా మరణించిన తర్వాత, పార్టీకి అవసరమైన ఆయుధాలు, వ్యూహాలు, రక్షణ కార్యకలాపాలన్నింటిని బర్సే దేవా చూసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. బర్సే దేవా, హిడ్మా ఒకే గ్రామానికి చెందినవారని, దీంతో మావోయిస్టు పార్టీలో ఆయన పాత్ర మరింత కీలకమని విశ్లేషకులు చెబుతున్నారు.

# తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు

## - ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

- ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు
- హాల్ టిక్కెట్లు ముందే వాట్సాప్ చేస్తే తప్పులు సరిదిద్దే అవకాశముంటుందని వెల్లడి
- హాల్ టిక్కెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని తల్లిదండ్రులకు సూచన




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల హాల్ టిక్కెట్లను వారి తల్లిదండ్రులకు వాట్సాప్ ద్వారా పంపనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయడం ద్వారా వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే పరీక్షలకు ముందే గుర్తించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, పరీక్షలకు 2 నెలల ముందే తల్లిదండ్రులకు హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయనున్నట్లు వెల్లడించారు. చాలా మంది తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాల్ టిక్కెట్‌లో ముద్రించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా తప్పులుంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియజేయాలని ఇంటర్ బోర్డు సూచించింది. అలాగే హాల్ టిక్కెట్ నెంబర్, పరీక్ష కేంద్రం చిరునామా, ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది.

# గృహ జ్యోతి పథకం ద్వారా 52.82 లక్షల మంది లబ్ధి

- లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వం 3,593 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించింది
- శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. శాసనమండలిలో సభ్యురాలు విజయశాంతి ప్రశ్నకు సమాధానం గా ఆయన వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు గ ృహ జ్యోతి లబ్ధిదారుల సంఖ్య 52, 82, 498 లక్షల మంది కాగా వీరి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3,593.17 కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో గ ృహ జ్యోతి లబ్ధిదారుల సంఖ్య 25,35,560 లక్షల మంది కాగా ఎన్పీడీసీఎల్ పరిధిలో 27,46,938 లక్షల మంది ఉన్నారు అని తెలిపారు. ఈ పథకం ద్వారా 52 ,82 ,498 లక్షల కుటుంబాలకు 3,593.17 కోట్లు బాగా అవడం మూలంగా వారు సామాజికంగా, ఆరోగ్యకరంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పిల్లలను మంచి చదువులు చదివించుకునేందుకు ఈ పథకం ఉపయోగపడిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588